

22ND ANNIVERSARY

నేటిధాత్రి

నిత్యాభియున కొత్త నిజరూపం

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

గురువారం 19-11-2026 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 203 రూ॥ 6.00





ఛీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

"తండ్రి కొడుకు"ల పిడిఎస్ దందా

ఏపిసోడ్ - 1

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో అధికారుల అండ.. తండ్రీ కొడుకుల "పిడిఎస్" దందా?

తండ్రి వ్యాపారం.. కొడుకు రాజకీయం?

- జిల్లాలో బెదురులేని వ్యాపారం...వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకొనే రాజకీయం ?
- అప్పట్లో "ఆర్ఎంపి" డాక్టర్..ఇప్పుడు "డిఫాల్ట్" రైస్ మిల్లర్?
- "పీడీఎస్" బియ్యం దందాలో నెంబర్ వన్?
- కొడుకు పొలిటికల్ లీడర్..కం కౌన్సిలర్?
- తండ్రి కొడుకులది ఆడింది ఆట పాట!

- "పిడిఎస్" బియ్యం అమ్మగలరు, కొనగలరు?
- మిల్లర్లకు అవసరమైన "పిడిఎస్" బియ్యం ఎంత దూరమైనా సమాకూర్చగలరు?
- పేరుకు మిల్లర్..."పిడిఎస్" బియ్యం మీడియేటర్?
- ఊరూరు తిరిగి రేషన్ బియ్యం సేకరించే వారి నుంచి కొనుగోలు?
- "పిడిఎస్" బియ్యం అవసరమైన మిల్లర్లకు అమ్మకాలు?
- "పిడిఎస్" బియ్యం మిల్లర్లకు అమ్మేది అతనే..
- అధికారులకు మిల్లర్ల సమాచారం చేరవేసేది అతనే?
- మళ్ళీ మధ్య వర్తిత్వం చేసేది అతనే?
- లారీలు విడిపించేది అతనే?
- అధికారులకు లంచాలు ఇప్పించేది అతనే?
- మధ్య వర్తిత్వం చేసి కాపాడేది అతనే?

- అటు అధికారులకు, మిల్లర్లకు మధ్య అనుసంధాన కర్త అతనే?
- చేతి నుంచి రూపాయి లంచం ఇచ్చే పనిలేదు?
- పట్టించేది అతనే..విడిపించిది అతనే??
- మంచి తనం ముసుగులో వ్యాపారం గుప్పిట్లో పెట్టుకున్నది అతనే?
- తన అక్రమ వ్యాపారానికి అడ్డు లేకుండా చూసుకుంటాడు?
- సినిమాను మించిన ట్విస్ట్ లతో దందా చేసిది అతనే?
- రేషన్ బియ్యం కొనుగోలు చేసే చిన్న చిన్న వ్యాపారులకు కొండంత దైర్యం?
- వాళ్ళతోనే అవసరమైతే రాజకీయ సంగ్రామం?
- రేషన్ బియ్యం దందాను అడ్డుకుంటే చిన్న వ్యాపారులను ముందు పెట్టి మంత్రాంగం?
- ఎమ్మెల్యే ను సైతం నోరు మూయించగల చాణక్యం?

- ఆ జిల్లా ఈ ఇద్దరి రాజకీయ వ్యాపార సంస్థానం?
- ఎవరా "తండ్రి కొడుకులు" ఎపిసోడ్ - 2

హైదరబాద్, నేటిధాత్రి:

అటు రాజకీయం, ఇటు వ్యాపారం ఏక కాలంలో కలిసి వస్తే సాగించే అరాచకం ఎంత వుంటుందో ఎవరికైనా తెలియంది కాదు. అలా కొన్ని కుటుంబాలకు అప్పుడప్పుడు కలిసి వస్తుంటాయి. సరిగ్గా ఇప్పుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లి జిల్లాలో తండ్రి కొడుకు ఇద్దరూ కలిసి పిడిఎస్ దందా సాగిస్తున్నారు. అధికారుల సహాకారం పూర్తిగా అందుకుంటున్నారు. అక్రమమైనా ఆ దందాను సక్రమంగా అంతులేని విధంగా సాగిస్తున్నారు? అనే మాటలు ఆ జిల్లాలో వినిపిస్తున్నాయి. అటు తండ్రి వ్యాపారం, ఇటు కొడుకు రాజకీయం రెండూ తోడు కావడంతో ఆ అక్రమ వ్యాపారం ఎదురు లేకుండా బెరుదు లేకుండా సాగుతోంది. రాజకీయంగా బలపడిన కుటుంబం కావడంతో అధికారులు కూడా చూసి చూడనట్లు వుండడమే కాదు, వారికి సహకరిస్తున్నారు? అనే అపవాదును అధికారులు ఎదుర్కొంటున్నారు. ఎందుకంటే ఈ ఇద్దరు విచ్చలవిడిగా పిడిఎస్‌రైస్ దందా కొనసాగిస్తున్నారని తెలుసు. అయినా అటు పట్టుకున్నది లేదు. కేసులు నమోదు చేసింది లేదు. కంచె చేను మేసినట్లుగా అధికారులు ఆమ్యామ్యాలకు అలవాటు పడి రాజకీయనాయకుడి ఒత్తిళ్లకు లొంగిపోయి సహకరిస్తున్నారు. ఇప్పుడు పిడిఎస్ దందా సాగిస్తున్న ఆ తండ్రి ఒకప్పుడు ఆర్ఎంపి వైద్యుడు. తర్వాత కాలంలో మిల్లర్ అవతారం ఎత్తారు. కాని అక్కడ కూడా డిఫాల్ట్ మిల్లర్‌గా మిగిలిపోయారు. అలా ప్రజా దనం దుర్వినియోగంచేశారు. ప్రభుత్వం ఇచ్చిన వడ్లు మాయం చేసి, తిరిగి బియ్యం పెట్టకుండా డిఫాల్ట్ మిల్లర్ అయ్యారు. అయినా ఆయన ఆయన అక్రమ బియ్యం దాందా ఆగలేదు? పిడిఎస్ బియ్యం దందాను కొనసాగించడంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే నెంబర్ వన్ అని చెప్పుకుంటున్నారు. అటు వ్యాపారం, ఇటు రాజకీయం రెండూ తన ఇంట్లోనే వుండడంతో పడిఎస్‌బియ్యం వ్యాపారంలోతండ్రి కొడుకులది ఆడింది ఆట, పాడింది పాట అయ్యిందని అంటున్నారు. ఎందుకంటే పిడిఎస్‌బియ్యం కొనాలన్నా, అమ్మాలన్నా వాళ్లే కొనగలరు. అమ్మగలరు. డిఫాల్లర్లుగా తేలిని మిల్లర్లందరికీ అవసరమైన పడిఎస్‌బియ్యం ఎంత దూరం నుంచైనా తెప్పించి ఇవ్వగలరు. ఎంత పిడిఎస్ బియ్యం కావాలన్నా సమకూర్చగలరు అని గుర్తింపు పొందారు. ఆ తండ్రి పేరుకు మాత్రమే మిల్లర్. మిల్లును ప్రభుత్వం మూసేసిన తర్వాత పిడిఎస్ బియ్యం మీడియేటర్‌గా మారిపోయారు. ఊరూరు తిరిగి రేషన్‌బియ్యం సేకరించే వారి నుంచి ఆ బియ్యం కొనుగోలు చేయడం, మిల్లర్లకు అవసరమైన మేర బియ్యం అమ్మడం మొదలు పెట్టారు. అయితే ఒక దశలో ఆ జిల్లాకు చెందని ఎమ్మెల్యే ఈ ఇద్దరి పిడిఎస్ బియ్యం అక్రమ వ్యాపారానికి అడ్డుపడ్డారని సమాచారం. అయితే జిల్లాలో ఊరూరు తిరిగి కొంత మంది తెచ్చే పడిఎస్ బియ్యం ఎప్పుడూ కొనుగోలు చేసే ఆ తండ్రి కొనుగోలు మానేశారు. ఊరూరు తిరిగి తెచ్చిన వాళ్ల నుంచి బియ్యంకొనుగోలు చేయడం లేదని ఒక దశలో తేల్చి చెప్పారు. అర్ధాంతరంగా తెచ్చిన బియ్యం కొనుగోలు చేయకుంటే ఎలా ? అని వాళ్లు ఈ తండ్రిని ప్రశ్నించారు. అందుకు కారణం ఎమ్మెల్యే అంటూ వాళ్లకు చెప్పడంతో వాళ్లంతా ఎమ్మెల్యేలను కలిసినట్టు సమాచారం. దాంతో అలా ఊరూరు తిరిగి బియ్యం సేకరించి తెచ్చే వాళ్లు ఏకంగా ఎమ్మెల్యేను కలిసి, మా పొట్ట కొట్టొద్దని వేడుకున్నారు. అలాంటి దందా చట్టపరంగా నేరమని ఎమ్మెల్యే చెప్పినా మాకు తెలిసిన బతుకు దెరువు ఇదే అని వాళ్లు ఎమ్మెల్యేకు చెప్పారు. ఇక చేసేది లేక ఎమ్మెల్యే మీ ఇష్టం అని చెప్పడంతో పిడిఎస్ బియ్యం అమ్మకాలు, కొనుగోలుకు ఇకఅడ్డు లేకుండాపోయింది. ఎమ్మెల్యేతోఇబ్బంది కాకుండాపోయింది? ఇక అప్పటి నుంచి ఆ తండ్రి కొడుకుల పిడిఎస్ బియ్యం దందా మూడు పువ్వులు , ఆరు కాయలుగా సాగుతోంది. ఇదిలా వుంటే ఇందులో మరో ట్విస్టు వుంది. అది ఇతర మిల్లర్లకు తెలియదు. వారి నుంచి పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసే వారికి అసలే తెలియదు. పిడిఎస్ బియ్యం అవసరమైన వారికి అమ్మేది ఆ తండ్రీకొడుకులే. ఆ లారీని మళ్లీ పోలీసులకు సమాచారం అందించి, పట్టించేది ఆ ఇద్దరే?? అని తెలియక చాలా మంది అమాయకులు మోసపోవడం కూడా జరుగుతోంది. అలా పోలీసులకు సమాచారం అందించడం, మళ్లీ మధ్య వర్తిత్వం చేసి పెద్ద మనుషులుగా చెలామణి కావడం అనేది మరీ విచిత్రం. లారీలు పట్టించేది వాళ్లే..మళ్లీ లారీలు విడిపించేది వాళ్లే. పోలీసులకు అధికారులకు లంచాలు ఇప్పించేది వాళ్లే. అలా అటు అధికారులను కూడా తమ గుప్పిట్లో పెట్టుకున్నారని తెలుస్తోంది. అటు మిల్లర్లకు, ఇటు అధికారులకు మధ్య సంధానకర్తగా వ్యవహరించేది కూడా ఆ తండ్రీ కొడుకులే కావడం గమనార్హం. వాళ్లు సాగించే వ్యాపారానికి అమ్యామ్యాలు పెద్దగా ఇవ్వాల్సిన పనిలేదు. వాళ్లు వ్యాపారానికి ఆటంకాలు కలిగే అవకాశం అసలే లేదు. చేతి నుంచి రూపాయి అధికారులకు ఇచ్చే అవసరం అంతకన్నా రాదు. పట్టించేది ఈ తండ్రీ కొడుకులే...విడిపించేది ఆ తండ్రీ కొడుకులే కావడంతో ఉభయ కుశలోపరిగా మారి లేని సమస్యను సృష్టించి పరిష్కరిస్తుంటారు. అటు అధికారులకు ఆదాయం, ఇటు మిల్లర్లకు న్యాయం చేసే వాళ్లుగా మారిపోతుంటారు. అదికారులు తమ అక్రమ వ్యాపారానికి అడ్డురాకుండా చూసుకుంటారు. ఇలా సినిమాను తలపించే ట్విస్టులతో కల్పించి వ్యాపారం చేయడంలో ఈ ఇద్దరు దిట్టలుఅని వాళ్ల గురించి తెలిసిన వాళ్లు చెప్పుకుంటుంటారు. మొత్తం మీద ఉమ్మడి కరీంనగర్ జిల్లాను వారి అక్రమ వ్యాపారానికి సంస్థానం చేసుకున్నారు. వ్యవసాయ చట్టాల ప్రకారం బియ్యం అక్రమ రవాణా నేరం. అందులోనూ పిడిఎస్ బియ్యం అక్రమ రవాణ మరీ నేరం. అయినా అడ్డూ అదుపు లేకుండా ఈ ఇద్దరు తండ్రీ కొడుకులు సాగిస్తున్నారు. రాజకీయంగా ఎదుగుతున్నారు. అదికారుల అండదండలతో విచ్చలవిడిగా ఈ దందా సాగిస్తున్నారు. ఇక అడిగేవారు ఏరి? ప్రశ్నించేవారు ఏది? రాజకీయంగా అండ దండలున్నాయి. ప్రజలు ఇచ్చిన అదికారం వుంది. పెద్ద పెద్ద నాయకుల అండదండలున్నాయి. ఆశీస్సులున్నాయి. మరో వైపు అదికారుల చల్లని చూపు వుంది. ఈ తండ్రి కొడుకులు ఇచ్చే లంచాలు అధికారుల నోర్లు మూపిస్తున్నాయి. చేతులు కట్టేస్తున్నాయి. తండ్రీకొడుకుల దందా అనుకున్నది అనుకున్నట్లు సాగుతోంది.



నేటిధాత్రి®

నిజాన్ని నిర్భయంగా చెప్పే పత్రిక

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక



గురువారం 19-11-2026 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 203 రూ॥ 6.00



ఇందిరమ్మ బీమా నమోదుకు


ప్రత్యేక కేంద్రాలు!

- ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులో నమోదు కేంద్రాల ఏర్పాటు
- రూ.2 లక్షల బీమా రూ.5 లక్షలకు పెంపు
- నెల రోజుల పాటు నమోదు ప్రక్రియ.. ప్రత్యేక యాప్ రూపకల్పన 4 లో
- కలెక్టర్లకు సీఎస్ సంజయ్ జాజు ఆదేశాలు

ఓటర్ల జాబితా సవరణ

గడువు పొడిగింపు!

- డిసెంబర్ 22న తుది ఓటర్ల జాబితా విడుదల
- ఎస్ఐఆర్ ప్రక్రియకు మరోసారి గడువు పెంపు
- డిసెంబర్ 15 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ 4 లో



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ గడువును కేంద్ర ఎన్నికల



బీఆర్ఎస్ కాసుకో.. వచ్చే ఎన్నికల్లో సింగిల్ డిజిటే!

39 స్థానాల నుంచి సింగిల్ డిజిట్‌కు పడిపోవడం ఖాయం



- కాంగ్రెస్ అభివృద్ధిని చూసి ఓర్వలేకే విపక్షాల విష ప్రచారం
- ధనిక రాష్ట్రంలో పేదల సంక్షేమాన్ని పట్టించుకోని అప్పటి దొర.. ఇప్పుడు ఫాంహౌస్‌కే పరిమితం
- కల్లూరులో 1,516 మందికి చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీలో మంత్రి పొంగులేటి

కల్లూరు, నేటిధాత్రి:
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు విష ప్రచారానికి దిగుతున్నాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. 4 లో

తెలంగాణకు రేవంత్ సర్కార్ తీరని ద్రోహం!

నాగార్జునసాగర్‌లో నీటి తరలింపుపై ప్రభుత్వ మౌనం ఎందుకు?



- అనుమతులు లేకుండా డెడ్‌స్టోరేజీ నుంచే ఏపీ నీటి తరలింపు
- ప్రధాని మోదీ, చంద్రబాబు, రేవంత్ కలిసి తెలంగాణకు అన్యాయం
- నీటి దోపిడీని అడ్డుకోకుంటే ప్రజా ఉద్యమం.. న్యాయపోరాటం తప్పదు: కేటీఆర్ 4 లో

హైదరాబాద్, నేటిధాత్రి:
సమైక్య పాలనలో జరిగిన అన్యాయం కంటే సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో తెలంగాణకు జరుగుతున్న ద్రోహం పెద్దదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. నాగార్జునసాగర్ వద్ద నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీటిని తరలిస్తున్నా తెలంగాణ ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషిస్తోందని విమర్శించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏపీ నీటి

ఖబడ్దార్ బిడ్డా.. యుద్ధం మొదలైతది!

సీఎం రేవంత్‌రెడ్డికి సొంత పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాస్ వార్నింగ్

- అధికారముందని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే సహించేది లేదు
- ప్రజాధనాన్ని దోచుకున్నా.. ఒక్క రూపాయి వృథా చేసినా వదిలిపెట్టను
- పదవుల కోసం కాదు.. ప్రజల సొమ్ము కాపాడటం కోసమే నా పోరాటం

హైదరాబాద్, నేటిధాత్రి:
సొంత ప్రభుత్వంపై విమర్శలతో తరచూ వార్తల్లో నిలిచే మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలో ఉన్నామని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రజాధనాన్ని కాపాడేందుకు అవసరమైతే యుద్ధానికి సిద్ధమని మాస్ వార్నింగ్ ఇచ్చారు. మూడేళ్ల పాలన తర్వాత కూడా తెలంగాణ ప్రజలు సంతోషంగా లేరని వ్యాఖ్యానించారు.

అధికారముందని విర్రవీగితే ఖబడ్దార్!

ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. అధికారముంది కదా అని తాను ఏం చేసినా చెల్లుతుందని అనుకుంటే ఖబడ్దార్ బిడ్డా.. యుద్ధం మొదలవుతుందని హెచ్చరించారు. తెలంగాణ అంటే కేవలం కొడంగల్, మధిర నియోజకవర్గాలు మాత్రమే కాదని, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజల ప్రయోజనాలను పాలకులు దృష్టిలో పెట్టుకోవాలని హితవు పలికారు. పాలకులు మరోసారి తప్పు చేస్తే ఎలాంటి నిర్ణయానికైనా వెనుకాడబోనని స్పష్టం చేశారు.

కాంట్రాక్టులు వద్దు.. కమీషన్లు అసలే వద్దు

తాను పదవుల కోసం పనిచేసే వ్యక్తిని కాదని, ప్రజల సొమ్మును కాపాడటమే తన లక్ష్యమని రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. రూ.1,000 కోట్ల కాంట్రాక్టు అయినా, రూ.5,000 కోట్ల కాంట్రాక్టు అయినా తక్కువ ధరకే పనులు చేయించే సామర్థ్యం తనకు ఉందని వ్యాఖ్యానించారు. కాంట్రాక్టుల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడాన్ని సహించబోనన్నారు. తాను కమీషన్లు ఇవ్వనని, తీసుకోనని స్పష్టం చేశారు.



ప్రజాధనం దోచుకుంటే వదిలిపెట్టను

ప్రభుత్వంలో అధికారంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలని రాజగోపాల్‌రెడ్డి సూచించారు. ప్రభుత్వ సొమ్ము అంటే ప్రజల సొమ్ము అని, ఒక్క రూపాయి వృథా అయినా తెలంగాణ ప్రజల ధనాన్ని కాపాడేందుకు మునుగోడు నుంచి రాజన్న సైన్యం మొత్తం కదులుతుందని హెచ్చరించారు. అధికార బలంతో తప్పులు చేస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని, ప్రజాధనాన్ని దోచుకున్నవారు ఎవరైనా సరే వదిలిపెట్టబోనని తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

క్రీడల్లో రేవంత్ మాటలు అంతర్జాతీయం..

చేతలు గల్లీ స్థాయే!

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో క్రీడారంగ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు అంతర్జాతీయ స్థాయిలో ఉంటే.. చేతలు మాత్రం గల్లీ స్థాయిని కూడా దాటడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహిస్తామంటూ ప్రచారం చేసుకుంటున్న ముఖ్యమంత్రికి క్రీడాకారుల సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్లుగానే క్రీడాకారులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేసిందని మండిపడ్డారు. క్రీడాకారుల సమస్యలు వింటుంటే ఆవేదన కలుగుతోందని పేర్కొన్నారు.



కోచ్‌లు లేకుండా క్రీడాభివృద్ధి ఎలా?

ఫుట్‌బాల్ సరదాల కోసం రూ.100 కోట్ల ప్రభుత్వ నిధులు ఖర్చు చేయడం తప్ప క్రీడాకారుల అభివృద్ధికి ప్రభుత్వం చేసిన ఖర్చు శూన్యమని హరీశ్‌రావు ఆరోపించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటే సామర్థ్యం ఉన్నప్పటికీ ప్రభుత్వ ప్రోత్సాహం లేక క్రీడాకారుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు. ఖేలో ఇండియా క్రీడలకు ప్రధానిని ఆహ్వానిస్తున్న ముఖ్యమంత్రి.. క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు కోచ్‌లను నియమించాలన్న కనీస ఆలోచన కూడా చేయడం లేదని విమర్శించారు. విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను వెలికితీసే పీఈటీలు, ఫిజికల్ డైరెక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయకుండా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామంటే లక్ష్యం ఎలా నెరవేరుతుందని ప్రశ్నించారు.

పీఈటీ, పీడీ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలి

ఖేలో ఇండియా పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటాలంటే ముందుగా కోచ్‌లను నియమించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు పీఈటీ, పీడీ పోస్టుల భర్తీకి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు, నగదు ప్రోత్సాహకాలు అందించాలని సూచించారు. గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ప్రయాణ, వసతి సౌకర్యాలతో పాటు టీఏ, డీఏ కల్పించాలన్నారు.

- ఒలింపిక్స్ నిర్వహిస్తామంటూ ప్రచార ఆర్భాటం.. క్రీడాకారుల సమస్యలు పట్టించుకోరా?
- కోచ్‌లు లేరు.. పీఈటీ, పీడీ పోస్టులు ఖాళీ.. స్పోర్ట్స్ యూనివర్సిటీ ఎలా నడుస్తుంది?
- క్రీడాకారులకు ఉద్యోగాలు, ప్రోత్సాహకాలు కల్పించాలి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం

క్రీడా బడ్జెట్ పెంచాలి

క్రీడారంగానికి బడ్జెట్ పెంచడంతో పాటు కేటాయించిన నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటును వేగవంతం చేసి ఆధునిక శిక్షణ కేంద్రాలు, మైదానాలు, క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలన్నారు. క్రీడల్లో రాజకీయ జోక్యం లేకుండా సమాన అవకాశాలు, పారదర్శక ఎంపిక విధానం అమలు చేయాలని కోరారు. మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువతను దగా చేశారని, వెంటనే మెగా డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ప్రకటనలు కాదు.. కార్యాచరణ కావాలి

క్రీడారంగ అభివృద్ధి అంటే స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రకటనలు, మైకుల ముందు ప్రగల్భాలు పలకడం కాదని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైతం అవకాశాలు కల్పించడమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. క్రీడాకారుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటం మానుకోవాలని, వారి హక్కులను కాపాడి ఆశయ సాధనకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలని డిమాండ్ చేశారు.

లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిన పబ్లిక్ ప్రాసిక్యూటర్!



- రూ.2 లక్షలు డిమాండ్.. రూ.1.50 లక్షలకు బేరం
- మధ్యవర్తితో కలిసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు
- పెద్దపల్లి కోర్టు పీపీ డొంకెన రవీందర్, మధ్యవర్తి రాజయ్యపై కేసు నమోదు 4 లో

రూ.2 లక్షల లంచంతో సర్పంచ్ రెడ్‌హ్యాండెడ్!

- మొదట రూ.30 లక్షలు డిమాండ్.. చివరకు రూ.13 లక్షలకు బేరం
- క్వారీ కార్యకలాపాలకు సహకరిస్తానంటూ లంచం డిమాండ్.. వరంగల్ ఏసీబీ వలలో ధరావత్ వీరు

మహబూబాబాద్, నేటిధాత్రి:
అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలలో మరో 4 లో

కృష్ణా జలాల్లో చుక్క నీటినీ వదులుకోం!

- పదేళ్లలో ఏపీ 4,460 టీఎంసీలు.. తెలంగాణ వినియోగం 1,993 టీఎంసీలే
- మేం వచ్చాక తెలంగాణకు 24 టీఎంసీల అధిక వినియోగం

బీఆర్ఎస్ హయాంలో ఏపీకి అధికంగా నీటి తరలింపు

- ఏపీ నీటి తరలింపును అడ్డుకునేందుకు కేంద్రానికి ఫిర్యాదు
- కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ నదీ జలాల్లో చుక్క నీటి వాటాను కూడా వదులుకునే ప్రసక్తే లేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ అధికంగా వినియోగించుకుందని గణాంకాలతో వెల్లడించారు. పదేళ్లలో ఏపీ 4,460 టీఎంసీల నీటిని తరలిస్తే తెలంగాణ 1,993 టీఎంసీలే వినియోగించుకుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ 98.16 టీఎంసీలు వినియోగించుకోగా, తెలంగాణ 122.74 టీఎంసీలు వినియోగించుకుందని పేర్కొన్నారు. ఏపీ కంటే తెలంగాణ 24 టీఎంసీలు అధికంగా వినియోగించుకుందని వివరించారు.

ఏపీ నీటి తరలింపును అడ్డుకుంటాం

కేంద్ర జలజీవన్ పథకం కింద ఏపీ 1.8 టీఎంసీల నీటిని తరలించే పనులు చేపట్టడాన్ని వ్యతిరేకిస్తున్నామని ఉత్తమ్ తెలిపారు. దీనిపై కేంద్రానికి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు అభ్యంతరాలు తెలిపామని, పనులు నిలిపివేయించేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు. ఏపీ నేతలతో లాలూచీ పడే వ్యక్తులం తాము కాదని, బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారాన్ని మానుకోవాలని హితవు పలికారు.

సోనియా వల్లే తెలంగాణ రాష్ట్రం

సోనియా గాంధీపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఉత్తమ్ ఖండించారు. సోనియా గాంధీ లేకుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేది కాదని, ఆమె గుండెల్లో తెలంగాణ ఉన్నందుకే రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతల పదవులు, ఆస్తులు, సంపదకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే పునాదని, ఈ విషయాన్ని కేసీఆర్ సైతం అసెంబ్లీలో చెప్పారని గుర్తుచేశారు.

కొత్త పెన్షన్లపై కాంగ్రెస్‌ది ప్రచార ఆర్భాటమే!

- 17,131 మందికి కోత.. కొత్తగా లబ్ధి 3,424 మందికే!
- కేసీఆర్ హయాంలోనూ రూ.2 వేలే.. ఇప్పుడూ అంతే
- మంత్రి సీతక్క, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌కు ఎమ్మెల్యే వేముల సవాల్




నిజామాబాద్, నేటిధాత్రి:
కొత్త పెన్షన్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచార ఆర్భాటం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. కేసీఆర్ హయాంలో నిజామాబాద్ జిల్లాలో 2,79,177 మందికి పెన్షన్లు అందించగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 17,131 మందికి కోత పెట్టిందని ఆరోపించారు. ప్రస్తుతం కొత్తగా 20,555 మందికి పెన్షన్లు ఇస్తున్నట్లు చెబుతున్నా 4 లో

కేంద్ర నిధుల సాధనలో తెలంగాణ అగ్రస్థానం!

వ్యవసాయ రంగానికి రూ.1,087.64 కోట్ల ప్రత్యేక సాయం

- దేశంలోనే అత్యధిక నిధులు సాధించిన రాష్ట్రంగా గుర్తింపు
- రైతు నమోదు, ఎరువుల పంపిణీ సంస్కరణలకు ప్రోత్సాహం
- అధికారుల సమష్టి కృషికి గుర్తింపు: మంత్రి తుమ్మల



హైదరాబాద్, నేటిధాత్రి:
కేంద్ర నిధుల సాధనలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రాలకు మూలధన పెట్టుబడుల కోసం ప్రత్యేక ఆర్థికసాయం పథకం కింద వ్యవసాయ రంగానికి కేంద్రం రూ.1,087.64 కోట్లు మంజూరు చేసింది. వ్యవసాయ సంస్కరణలకు దక్కిన గుర్తింపుగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ విజయాన్ని అభివర్ణించారు.

రెండు విభాగాల్లో నిధుల కేటాయింపు 4 లో



నేటిధాత్రి

నిర్భయమైన కార్పు నిజనిరూపం

22ND ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం 2004-2025

తెలుగు వార్త పత్రిక



గురువారం 19-11-2026 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 203 రూ॥ 6.00

22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి

22ND ANNIVERSARY

22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ ,
తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ **"22 వ వసంతం"** లోకి దిగ్విజయంగా
అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ ,
సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని
మనస్ఫూర్తిగా కోరుకుంటూ....**



మీ

కట్టా శివ సుబ్రహ్మణ్యం

సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా

8520007444

22ND ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం



మీ

కట్టా రాఘవేందర్ రావ్

సీఈఓ నేటిధాత్రి దినపత్రిక

9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03

Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

తెలంగాణకు రేవంత్ సర్కార్

తీరని ద్రోహం!

నాగార్జునసాగర్‌లో నీటి తరలింపుపై ప్రభుత్వ మౌనం ఎందుకు?



- అనుమతులు లేకుండా డెడ్‌స్టోరేజీ నుంచే ఏపీ నీటి తరలింపు
- ప్రధాని మోదీ, చంద్రబాబు, రేవంత్ కలిసి తెలంగాణకు అన్యాయం
- నీటి దోపిడీని అడ్డుకోకుంటే ప్రజా ఉద్యమం.. న్యాయపోరాటం తప్పదు: కేటీఆర్

హైదరాబాద్, నేటిధాత్రి:

సమైక్య పాలనలో జరిగిన అన్యాయం కంటే సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో తెలంగాణకు జరుగుతున్న ద్రోహం పెద్దదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. నాగార్జునసాగర్ వద్ద నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీటిని తరలిస్తున్నా తెలంగాణ ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషిస్తోందని విమర్శించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏపీ నీటి తరలింపును అడ్డుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. నీటి తరలింపు జరుగుతుంటే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి తెలియదా అని ప్రశ్నించారు.

డెడ్‌స్టోరేజీ నుంచే నీటి తరలింపు

మంచినీటి పథకం పేరుతో ఏపీ ప్రభుత్వం ఎలాంటి అనుమతులు లేకుండా నీటిని తరలిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. డెడ్‌స్టోరేజీ నుంచి కూడా నీటిని ఎత్తుకెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారాన్ని అడ్డుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కలిసి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.

బీజేపీ నేతల మౌనం ఎందుకు?

కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే ఏపీ ప్రభుత్వం నీటి తరలింపునకు పాల్పడుతోందని కేటీఆర్ ఆరోపించారు. ఏపీ నీటి తరలింపుపై తెలంగాణకు చెందిన బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. కృష్ణా నదిలో తెలంగాణకు మిగిలిన 40 టీఎంసీల నీటిని తాగునీటి అవసరాల కోసం కేటాయించాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసిందా అని నిలదీశారు. ఏపీ నీటి తరలింపును అడ్డుకునేందుకు బోర్డు వద్ద ప్రత్యేకంగా ఏమైనా చర్యలు చేపట్టారా అని ప్రశ్నించారు.

తాగునీటి కేటాయింపులపై స్పష్టత ఇవ్వాలి

హైదరాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాల తాగునీటి అవసరాల కోసం కృష్ణా నదిలో ఎంత మేర నీటి నిల్వలను కేటాయించారో ప్రభుత్వం స్పష్టం చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఏపీ నీటి తరలింపుపై కేఆర్ఎంబీ వద్ద తెలంగాణ ప్రభుత్వం తన అభ్యంతరాలను నమోదు చేసిందా లేదా వెల్లడించాలని కోరారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో నిర్లక్ష్యం వహిస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

ప్రజా ఉద్యమానికి సిద్ధం

తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. కృష్ణా నదీ జలాల తరలింపును అడ్డుకునేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యవంతం చేస్తామని, నదీ పరివాహక ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహిస్తామని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఏపీ నీటి తరలింపును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ కాసుకో.. వచ్చే ఎన్నికల్లో

సింగిల్ డిజిటే!

39 స్థానాల నుంచి సింగిల్ డిజిట్‌కు పడిపోవడం ఖాయం





కల్వూరు, నేటిధాత్రి:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు విష ప్రచారానికి దిగుతున్నాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. గత ఎన్నికల్లో 39 స్థానాలు గెలుచుకున్న బీఆర్ఎస్.. వచ్చే ఎన్నికల్లో సింగిల్ డిజిట్‌కే పరిమితం కావడం ఖాయమని జోస్యం చెప్పారు. గత పాలకుల వైఫల్యాలతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తూ ప్రజాపాలన సాగిస్తున్నామని పేర్కొన్నారు.

బుధవారం కల్వూరులోని వీఆర్‌కే ఫంక్షన్ హాల్‌లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయితో కలిసి కల్వూరు మున్సిపాలిటీ, మండల పరిధిలోని 1,516 మంది లబ్ధిదారులకు చేయూత పథకం నూతన పింఛన్ మంజూరు పత్రాలను మంత్రి పంపిణీ చేశారు.

సంక్షేమాన్ని చూసి ఓర్వలేక విష ప్రచారం

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో పేదల సంక్షేమాన్ని అప్పటి పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 8 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, 4.50 లక్షల మందికి చేయూత పింఛన్లు, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, రూ.73 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్‌తో పాటు నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేస్తున్నామని వివరించారు. ప్రజల అవసరాలు గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని మండిపడ్డారు.

ఫాంహౌస్‌కే పరిమితమైన అప్పటి దొర

ధనిక రాష్ట్రంలో ఉన్నప్పుడు పేదలకు సంక్షేమం అందించలేని అప్పటి పాలకుడు.. ఇప్పుడు సిగ్గుతో ఫాంహౌస్‌కే పరిమితమయ్యారని పొంగులేటి ఎద్దేవా చేశారు. బావ, బామ్మర్దులు నోరు తెరిస్తే అబద్ధాలే మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా, తలకిందులుగా తపస్సు చేసినా వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సింగిల్ డిజిట్ సీట్లే వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మార్కెట్ చైర్మన్ మోహన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కస్తాల నరేందర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్త పెన్షన్లపై కాంగ్రెస్‌ది ప్రచార ఆర్భాటమే!



నిజామాబాద్, నేటిధాత్రి:

కొత్త పెన్షన్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచార ఆర్భాటం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. కేసీఆర్ హయాంలో నిజామాబాద్ జిల్లాలో 2,79,177 మందికి పెన్షన్లు అందించగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 17,131 మందికి కోత పెట్టిందని ఆరోపించారు. ప్రస్తుతం కొత్తగా 20,555 మందికి పెన్షన్లు ఇస్తున్నట్లు చెబుతున్నా, వాస్తవంగా పెరిగింది 3,424 మందేనని పేర్కొన్నారు.

రూ.4 వేల హామీ ఏమైంది?

కేసీఆర్ హయాంలో ఇచ్చిన రూ.2 వేల పెన్షనే ఇప్పటికీ కొనసాగుతోందని, రూ.4 వేల హామీ ఏమైందని ప్రశ్నించారు. కొద్దిమందికి కొత్త పెన్షన్లు ఇచ్చి పెద్దఎత్తున సభలు, సమావేశాలతో ప్రచారం చేసుకోవడం విడ్డూరమన్నారు.

పదవులకు రాజీనామా చేస్తారా?

తాను వెల్లడించిన గణాంకాలు తప్పని నిరూపించాలని మంత్రి సీతక్క, జిల్లా మంత్రి సుదర్శన్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు సవాల్ విసిరారు. తన లెక్కలు తప్పని తేలితే సమాధానం చెబుతానని, నిరూపించలేకపోతే వారు పదవులకు రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు.

ఇందిరమ్మ బీమా నమోదుకు ప్రత్యేక కేంద్రాలు!



హైదరాబాద్, నేటిధాత్రి:

రాష్ట్రంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ బీమా భద్రత కల్పించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న వివిధ బీమా పథకాలన్నింటినీ ఇందిరమ్మ బీమా గొడుగు కిందకు తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పథకం అమలు, నమోదు ప్రక్రియపై సమీక్షించారు.

ప్రతి వార్డులో ప్రత్యేక నమోదు కేంద్రాలు

ఇందిరమ్మ కుటుంబ బీమా నమోదుకు ప్రతి గ్రామ పంచాయతీతో పాటు మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబ సభ్యుడికి బీమా భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కుటుంబంలోని సభ్యులందరూ నమోదు చేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు

ఇప్పటికే వివిధ వర్గాలకు అమలవుతున్న బీమా పథకాలను ఇందిరమ్మ బీమా పరిధిలోకి తీసుకొస్తున్నట్లు సీఎస్ వివరించారు. నేతన్నలు, గౌడలు, కార్మికులు, మత్స్యకారులకు ప్రస్తుతం అందుతున్న రూ.2 లక్షల బీమా సౌకర్యాన్ని రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు తెలిపారు. ఈ పథకం ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని స్పష్టం చేశారు.

నెల రోజుల పాటు నమోదు.. ప్రత్యేక యాప్

ఇందిరమ్మ బీమా నమోదు ప్రక్రియ దాదాపు నెల రోజుల పాటు కొనసాగనుందని సంజయ్ జాజు వెల్లడించారు. ఆన్‌లైన్ ద్వారా నమోదుకు వీలుగా ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. పథకంపై గ్రామస్థాయి నుంచి పట్టణ ప్రాంతాల వరకు విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్లకు సూచించారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా, సమర్థవంతంగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.

రూ.2 లక్షల లంచంతో సర్పంచ్ రెడ్‌హ్యాండెడ్!

మహబూబాబాద్, నేటిధాత్రి:

అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలలో మరో ప్రజాప్రతినిధి చిక్కారు. మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం మోదుగుడ్డ తండా గ్రామ సర్పంచ్ ధరావత్ వీరు రూ.2 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఖమ్మంలోని ఫిర్యాదుదారుడి కార్యాలయంలో లంచం స్వీకరిస్తుండగా వరంగల్ ఏసీబీ బృందం ఈ దాడి నిర్వహించింది. మొత్తం రూ.13 లక్షలు డిమాండ్ చేయగా, అందులో మొదటి విడతగా రూ.2 లక్షలు తీసుకుంటున్న సమయంలో పట్టుబడ్డారు.

మొదట రూ.30 లక్షల డిమాండ్

మెసర్స్ శారదా స్టోనెక్స్, మెసర్స్ ప్రీమియర్ గ్రానైట్స్, మెసర్స్ రాసి గ్రానైట్స్ సంస్థల క్వారీ కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసి, గ్రానైట్ వ్యాపారం సజావుగా సాగేందుకు అధికారికంగా సహకరిస్తానంటూ సర్పంచ్ లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ వెల్లడించింది. తొలుత రూ.30 లక్షలు డిమాండ్ చేసి, అనంతరం రూ.13 లక్షలకు బేరం కుదుర్చుకున్నట్లు తెలిపింది.

రూ.2 లక్షలు స్వాధీనం

ఏసీబీ ట్రాప్ సమయంలో రూ.2 లక్షల లంచం సొమ్మును



అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తన అధికారిక హోదాను దుర్వినియోగం చేస్తూ అక్రమంగా లబ్ధి పొందేందుకు ప్రయత్నించారని, ప్రజా విధులను నిజాయితీగా నిర్వర్తించలేదని ఏసీబీ పేర్కొంది.

ప్రత్యేక కోర్టుకు తరలింపు

నిందితుడిని అరెస్టు చేసి, జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం వరంగల్‌లోని ఎస్‌పీఈ, ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టు ఎదుట హాజరుపరచనున్నారు. ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుడి పేరు, వివరాలను గోప్యంగా ఉంచినట్లు అధికారులు తెలిపారు.

లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిన పబ్లిక్ ప్రాసిక్యూటర్!



పెద్దపల్లి, నేటిధాత్రి:

న్యాయస్థానంలో కేసును తమకు అనుకూలంగా ముగించేందుకు నిందితులకు సహకరించడానికి లంచం తీసుకుంటూ పెద్దపల్లి కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవీందర్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఆయనకు మధ్యవర్తిగా వ్యవహరించిన ప్రైవేట్ వ్యక్తి రెడ్డిరాజుల రాజయ్యను సైతం అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని కేసు నమోదు చేశారు.

రూ.2 లక్షల నుంచి రూ.1.50 లక్షలకు బేరం

ధర్మారం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నంబర్ కేసులో నిందితులుగా ఉన్న వ్యక్తులు న్యాయస్థానంలో విచారణను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను మధ్యవర్తి ద్వారా సంప్రదించారు. కేసును సులభతరం చేసి, అజ్యుడికేషన్ ద్వారా ముగించేందుకు సహకరించాలని కోరినట్లు సమాచారం. ఇందుకోసం పీపీ తొలుత రూ.2 లక్షలు డిమాండ్ చేసి, అనంతరం రూ.1.50 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఏసీబీ అధికారుల వివరాలు వెల్లడించాయి.

వలపన్ని పట్టుకున్న ఏసీబీ

లంచం డిమాండ్‌పై ఫిర్యాదుదారులు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో పక్కా వ్యూహంతో రంగంలోకి దిగిన అధికారులు బుధవారం లంచం తీసుకుంటున్న సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవీందర్‌తో పాటు మధ్యవర్తి రాజయ్యను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి కరీంనగర్‌లోని ఏసీబీ కోర్టులో హాజరుపరిచినట్లు అధికారులు వెల్లడించారు.

కేంద్ర నిధుల సాధనలో తెలంగాణ అగ్రస్థానం!



హైదరాబాద్, నేటిధాత్రి:

కేంద్ర నిధుల సాధనలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రాలకు మూలధన పెట్టుబడుల కోసం ప్రత్యేక ఆర్థికసాయం పథకం కింద వ్యవసాయ రంగానికి కేంద్రం రూ.1,087.64 కోట్లు మంజూరు చేసింది. వ్యవసాయ సంస్కరణలకు దక్కిన గుర్తింపుగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ విజయాన్ని అభివర్ణించారు.

రెండు విభాగాల్లో నిధుల కేటాయింపు

రైతుల నమోదు, ఎరువుల పంపిణీ విధానాల అమలుకు రూ.422.64 కోట్లు, ఎరువుల పంపిణీ వ్యవస్థలో సంస్కరణలకు ప్రోత్సాహకంగా రూ.665 కోట్లు కేటాయించారు.

రైతులకు సులభంగా ఎరువులు

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఎరువుల విక్రయ వ్యవస్థ అమలవుతోందని మంత్రి తెలిపారు. రైతు గుర్తింపు సంఖ్యతో ఎరువుల కొనుగోలు సులభమైందని, గతంలో మాదిరిగా గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండాల్సిన పరిస్థితి తగ్గిందన్నారు. యాసంగిలోనూ రైతులకు సులభంగా ఎరువులు అందిస్తున్నామని పేర్కొన్నారు.

మద్దతు ధరకు పంటల విక్రయానికి తోడ్పాటు

రైతు గుర్తింపు సంఖ్యతో కనీస మద్దతు ధరకు పంటల విక్రయం సులభతరమవుతోందని తుమ్మల తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన రైతులకు అందించడంతో పాటు వ్యవసాయ రంగంలో పారదర్శకత పెంచేందుకు ఈ సంస్కరణలు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు.

మేనిఫెస్టోకు మూడేళ్లు.. కాంగ్రెస్ నయవంచనకు మూడేళ్లు!

అభయహస్తం కాస్తా.. శూన్య హస్తంగా మారింది



- 420 హామీలు.. ఆరు గ్యారెంటీలతో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించారు
- హామీల అమలుపై ఊరూరా చర్చలు.. కాంగ్రెస్‌ను ప్రజాక్షేత్రంలో ఎండగడతాం
- జన చైతన్య సభకు కేటీఆర్ రాక.. కాకతీయ కళాశాల మైదానంలో ఈ నెల 22న భారీ సభ

హన్మకొండ, నేటిధాత్రి:

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నయవంచనకు పాల్పడిందని వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ విమర్శించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేసి మూడేళ్లు పూర్తవుతున్న సందర్భంగా, రానున్న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 22న సాయంత్రం 5 గంటలకు కాకతీయ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న జన చైతన్య సభకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అరూరి రమేష్ మాట్లాడారు.

కాంగ్రెస్ గొప్పగా ప్రచారం చేసుకున్న అభయహస్తం ఇప్పుడు హామీలను అమలు చేయని మొండి హస్తంగా మారిందని విమర్శించారు. మూడేళ్లు గడిచినా ఇచ్చిన హామీలకు దిక్కులేదని, అమలు విషయంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. గాంధీభవన్ సాక్షిగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేకపోవడానికి కారణమేంటని ప్రశ్నించారు.

మేనిఫెస్టో పేరుతో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఆ తర్వాత హామీల అమలును గాలికొదిలేసిందని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి, అధికారంలోకి వచ్చాక ఒక్కో హామీకి తూట్లు పొడిచిందని విమర్శించారు.

కాంగ్రెస్ మేనిఫెస్టోపై గ్రామగ్రామాన చర్చలు నిర్వహించి, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలను ఎండగడతామని అరూరి రమేష్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ మాయమాటలు, నయవంచనను తెలంగాణ ప్రజలు ఇప్పటికే గుర్తించారని, రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

ఓటర్ల జాబితా సవరణ గడువు పొడిగింపు!



హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ గడువును కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి పొడిగించింది. డిసెంబర్ 10తో ముగియాల్సిన ప్రక్రియను ఈ నెలాఖరు వరకు కాకుండా డిసెంబర్ 22 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. సవరించిన షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 22న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు వెల్లడించింది.

అర్హులకు మరో అవకాశం

ఓటర్ల ముసాయిదా జాబితాలో పేర్లు లేని అర్హులైన పౌరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల సంఘం సూచించింది. ఓటరు నమోదుతో పాటు జాబితాలో పేర్లు, వివరాలకు సంబంధించి క్లెయిమ్స్, అభ్యంతరాలను డిసెంబర్ 15 వరకు స్వీకరించనున్నట్లు తెలిపింది. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందేలా సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించింది.

చేయూత పెన్షన్లతో పేదల బతుకుల్లో వెలుగులు!

- వర్ధన్నపేట నియోజకవర్గ 13 డివిజన్లలో కొత్త పింఛన్ల మంజూరు
- లబ్ధిదారులకు ఉత్తర్వులు అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



హన్మకొండ, నేటిధాత్రి:

నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నాలుగు లక్షలకు పైగా చేయూత పింఛన్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని 13 డివిజన్లకు చెందిన కొత్త పింఛన్ లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమం హన్మకొండ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు.

అర్హులకు సంక్షేమ ఫలాలు

కూడా చైర్మన్ గుండు సుధారాణి, హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదాదేవి, మున్సిపల్ కమిషనర్ వెంకన్నతో కలిసి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలు అందజేశారు. కొత్తగా పింఛన్లు మంజూరు కావడం సంతోషకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

పేదలకు ఆర్థిక భరోసా

వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్లు నెలవారీ ఆర్థిక భరోసాగా నిలుస్తాయని నాగరాజు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని, పేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామ, డివిజన్ నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న కుటుంబాలకు అల్లం ఫౌండేషన్ ఆర్థిక చేయూత

మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున

రూ.10 వేల ఆర్థిక సాయం



గీసుగొండ, నేటిధాత్రి: ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన మానవత్వమని చాటుతూ అల్లం బాలకిషోర్ రెడ్డి ఫౌండేషన్ మరోసారి తన సేవా గుణాన్ని చాటుకుంది. గీసుగొండ మండలం మనుగొండ గ్రామంలో ఇటీవల మృతి చెందిన మంద కొమురయ్య, చాపర్తి లింగమ్మ కుటుంబాలను శ్రీమతి అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులతో అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారికి ధైర్యం చెబుతూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం అల్లం బాలకిషోర్ రెడ్డి ఫౌండేషన్ తరఫున ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున మొత్తం రూ.10 వేల ఆర్థిక సాయాన్ని గ్రామ నాయకుల ద్వారా అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి దంపతులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనుగొండ గ్రామ సర్పంచి పేర్ల శ్రవణ్, మొదటి వార్డు సభ్యుడు యాగోని రజనీకాంత్ గౌడ్, ఏడో వార్డు సభ్యుడు తుప్పరి ఉదయ్ శంకర్, తొమ్మిదో వార్డు సభ్యుడు లాదిళ్ల చిరంజీవి, రజక సంఘం పెద్దమనిషి చాపర్తి నాగరాజు, తుప్పరి వికాస్, గాదుల బొందాలు, మాదాసి రాంబాబు, బోయ అశోక్, ఎంబాడి శివశంకర్, చాపర్తి కనకయ్య, మండ ఎల్లయ్య, పేర్ల రవి తదితరులు పాల్గొన్నారు. గ్రామ కార్యకర్తలు, బాలకిషోర్ రెడ్డి అభిమానులు హాజరై మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నరసింహులపల్లిలో పురాతన జైన విగ్రహాల తరలింపుపై వివాదం!

ప్రభుత్వ అనుమతులు లేకుండానే ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడంపై అనుమానాలు?

ప్రైవేటు స్థల యజమాని నోట సర్పంచ్ పేరు..! పదే పదే పలకడంపై భిన్నాభిప్రాయాలు?

సమగ్ర విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

బాధ్యతలలో అలసత్వం వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి



కరీంనగర్, నేటిధాత్రి: కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నరసింహులపల్లి గ్రామంలో గతంలో వెలుగులోకి వచ్చిన జైన మతస్థులకు చెందిన పురాతన మహావీర్ విగ్రహాల తరలింపు వ్యవహారం వివాదాస్పదంగా మారింది. గ్రామ పంచాయతీ ఆధీనంలో, పర్యవేక్షణలో ఉన్న ఈపురాతన విగ్రహాలను గత కొద్ది రోజుల క్రితం ప్రైవేటు వ్యక్తులకు అప్పగించినట్లు తెలుస్తోంది. అయితే ఇందుకు సంబంధించి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు, అధికారిక ఉత్తర్వులు, గ్రామ పంచాయతీ తీర్మానాలు ఉన్నాయనే అంశంపై స్పష్టత లేకపోవడం పలు సందేహాలకు తావిస్తోంది.వివరాల్లోకి వెళితే జూన్ 13, 2020లో ఒక రైతు పొలంలో లభ్యమైన పురాతన విగ్రహాలు 24వ జైన తీర్థంకులు వర్ధమాన మహావీర్ మరియు అంతకు 3ఏళ్ల ముందు లభించిన మరో జైన తీర్థంకుల విగ్రహం పార్శ్వనాథుడుకు సంబంధించినదని అప్పటి పురావస్తు శాఖ ఏడి నాగరాజు తెలిపినట్లు సమాచారం. అప్పటి పర్యాటక పురావస్తు శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, అప్పటి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అప్పటి జిల్లా కలెక్టర్ శశాంక, జిల్లా ఎస్పీ కమలాసన్ రెడ్డి, పురావస్తు శాఖ ఏడితో కలిసి విగ్రహాలను సందర్శించి జైన మతస్థులకు చెందిన 24వ జైన తీర్థంకులు వర్ధమాన మహావీర్ మరియు మరో జైన తీర్థంకుల విగ్రహం పార్శ్వనాథుడని తెలిపారు. ఈప్రాంతంలో త్రవ్వకాలు చేపడితే మరిన్ని విగ్రహాలు బయటపడతాయని వారు తెలిపినట్లు సమాచారం. జిల్లా కలెక్టర్ శశాంక మరియు అధికారులు లభించిన పురాతన జైన విగ్రహాలను గ్రామ పంచాయతి ఆధ్వర్యంలో భద్రపరచాలని సూచించారని, పర్యాటక ప్రాంతంగా కోట్ల నరసింహులపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపినట్లు సమాచారం. అయితే అక్టోబర్,2026 వరకు పంచాయతీ ఆధీనంలో ఉన్న విగ్రహాలను నవంబర్,2026లో జైన సంఘానికి చెందిన ఉమా శంకర్ ప్రైవేటు వ్యక్తికి ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా గ్రామ సర్పంచ్ మరియు మరికొంతమంది కలిసి అప్పగించినట్లు సమాచారం. అయితే ఈప్రక్రియలో గ్రామ పంచాయతీ పాలకవర్గం అధికారిక తీర్మానం చేసినట్లు గానీ, సంబంధిత పురావస్తు శాఖ నుంచి అనుమతులు పొందినట్లు గానీ ఇప్పటివరకు ఎలాంటి పత్రాలు వెలుగులోకి రాలేదు. కొద్దిమంది సమక్షంలో తూతూమంత్రంగా జరిపిన బహిరంగ విచారణ ఆధారంగానే అప్పగింత జరిగినట్లు తెలుస్తున్నప్పటికీ, ఆవిచారణకు సంబంధించిన నివేదికలు, ఉత్తర్వులు కూడా అందుబాటులో ఉన్నాయా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



గ్రామ పంచాయతీ కార్యదర్శి అలసత్వం...

గ్రామ పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా రెండు ఇంటి నంబర్ల కోసం దరఖాస్తు చేసుకున్నాడని ప్రస్తుతం కన్ఫ్యూక్షన్లో ఉన్నావని తెలిపారు. కానీ మోఖాపై మీద మాత్రం ముప్పై గుంటలకు పైగా ఎకరూప స్థలంలో ప్రహరీ గోడ నిర్మాణంతో కూడిన స్థలంలో రెండుకు పైగా నిర్మాణాలు ఉన్నప్పటికీ పంచాయతీ కార్యదర్శి అటువైపు కన్నెత్తి చూడకపోవడం మరియు నోటీసులు జారీ చేయకపోవడం చూస్తుంటే ప్రతినిత్యం గ్రామాన్ని సందర్శిస్తున్నాడా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పంచాయతీరాజ్ నిబంధనల ప్రకారం మూడు వందల చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంతో నిర్మాణం కలిగితే అట్టి నిర్మాణం గ్రామపంచాయతీ పరిధిదాటి డీటీసీపీ పరిధిలోకి వెళుతుంది కానీ పంచాయతీ కార్యదర్శి అక్కడ పర్మిషన్ లకు మించి ఎక్కువ నిర్మాణాలు జరుగుతున్న చూసి చూడనట్టు వారికి సహకరిస్తున్నట్టు స్పష్టమవుతున్నది. కావున ఈవిషయంపై ఉన్నతాధికారులు ఏవిధంగా చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

పురాతన విగ్రహాల విషయంలో చట్ట నిబంధనలు పాటించారా?... పురాతన విగ్రహాల పరిరక్షణ, సంరక్షణ, తరలింపు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు, నిబంధనలు రూపొందించాయి. ముఖ్యంగా తెలంగాణ తెలంగాణ పురాతన మరియు చారిత్రక కట్టడాలు, పురావస్తు ప్రదేశాలు మరియు అవశేషాల చట్టం, 1960 మరియు పురావస్తువులు మరియు కళా సంపద చట్టం, 1972 వంటి చట్టాల పరిధిలోకి ఈ విగ్రహాలు వస్తాయా? వాటి పురాతనత్వాన్ని సంబంధిత శాఖ అధికారులు నిర్ధారించారా? అనే అంశాలు పరిశీలించాల్సి ఉంటుంది. పురాతన జైన విగ్రహాలను ఒకరి ఆధీనంలో నుంచి మరొకరి ఆధీనంలోకి అప్పగించే సమయంలో సంబంధిత అధికారుల అనుమతులు, యాజమాన్య హక్కులు, సంరక్షణ బాధ్యతలు, చట్టబద్ధమైన విధివిధానాలను పరిశీలించాల్సిన అవసరం ఉంటుంది. కేవలం బహిరంగ విచారణ నిర్వహించినంత మాత్రాన పురాతన విగ్రహాల అప్పగింతకు అవసరమైన చట్టపరమైన అనుమతులు లభించినట్లు భావించలేమని చట్టపరమైన అంశాలను పరిశీలిస్తున్నవారు అభిప్రాయపడుతున్నారు.

జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి.... నరసింహులపల్లిలో వెలుగుచూసిన పురాతన మహావీర్ విగ్రహాల అప్పగింత వ్యవహారంపై జిల్లా కలెక్టర్, జిల్లా పురావస్తు శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. విగ్రహాలు ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉన్నాయి? వాటిని అప్పగించేందుకు ఏఅధికారి అనుమతి ఇచ్చారు? పంచాయతీ వద్ద ఏవైనా రికార్డులు ఉన్నాయా? పురావస్తు శాఖ పరిశీలన జరిగిందా? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఒకవేళ పురాతన జైన విగ్రహాల అప్పగింత ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, పురాతన జైన వారసత్వ సంపదకు ఎలాంటి నష్టం కలగకుండా తగిన సంరక్షణ చర్యలు అధికారికంగా చట్టబద్ధమైన పద్ధతిలో చేపట్టాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

పార్టీ మారేది లేదు.. కాంగ్రెస్‌ను వీడేది లేదు!

మీడియా ముందుకొచ్చిన ఆరుగురు మాజీ కార్పొరేటర్లు

సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవం

ఫోటోలు ఉపయోగించి వార్తలు రాయడంపై కార్పొరేటర్ల ఆవేదన



వరంగల్, నేటిధాత్రి: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మాజీ కార్పొరేటర్ల పార్టీ మార్పుపై సాగుతున్న ప్రచారానికి తెరదించే ప్రయత్నం జరిగింది. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆరుగురు మాజీ కార్పొరేటర్లు మీడియా సమావేశం ఏర్పాటు చేసి, తాము పార్టీ మారుతున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను ఖండించారు. తాము కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు.సమావేశంలో బస్వరాజు కుమార్, భైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, ఎలగం సత్యనారాయణ, సోమిశెట్టి ప్రవీణ్, ఫుర్హాన్, పల్లం పద్మ రవి పాల్గొన్నారు. తమతో ఎలాంటి సంప్రదింపులు జరపకుండానే తమ ఫోటోలను ఉపయోగించి పార్టీ మారుతున్నట్లు వార్తలు ప్రచారం చేయడం బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు ఎన్నడూ లేని విధంగా పలు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు. పదవుల కోసం కాకుండా ప్రజల సంక్షేమం కోసం ప్రజాక్షేత్రంలో పనిచేస్తామని తెలిపారు.తమను ఇబ్బందులకు గురిచేసేందుకు కొందరు పార్టీ అధినాయకుల వద్ద తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో టికెట్ ఇచ్చినా, ఇవ్వకపోయినా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు.

గత రాజకీయ నేపథ్యంపై చర్చ.... గతంలో బీఆర్ఎస్ పార్టీ బీఫారాలపై కార్పొరేటర్లుగా గెలుపొందిన వీరు, రాష్ట్రంలో అధికార మార్పు అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాజాగా పార్టీ మార్పుపై వస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ కాంగ్రెస్‌లోనే కొనసాగుతామని ప్రకటించడం వరంగల్ తూర్పు రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. రాబోయే గ్రేటర్ వరంగల్ ఎన్నికల నేపథ్యంలో వీరి రాజకీయ వైఖరి, పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలత ఎలా ఉండబోతుందన్నది ఆసక్తికరంగా మారింది.

పరకాల శ్మశాన వాటిక ఆధునీకరణకు పోచంపల్లి ఫౌండేషన్ ముందడుగు

అంచనాలు సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఎమ్మెల్సీ విజ్ఞప్తి



పరకాల, నేటిధాత్రి: పరకాల పట్టణ శ్మశాన వాటికను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసేందుకు పోచంపల్లి ఫౌండేషన్ ముందుకు వచ్చింది. ఈ మేరకు పనులకు సంబంధించిన సమగ్ర అంచనాలు సిద్ధం చేయాలని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. 57వ డివిజన్‌లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ఆదర్శ వైకుంఠధామాన్ని అధికారులు సందర్శించి,అక్కడి సౌకర్యాలను పరిశీలించాలని సూచించారు.పరకాల శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు అంచనాలు సిద్ధం చేస్తే ఫౌండేషన్ ద్వారా నిధులు సమకూర్చి పనులు చేపడతామని తెలిపారు.ఈ ప్రాంతంతో తనకున్న అనుబంధంతో ప్రజా సంక్షేమ కార్యక్రమంగా ఈ అభివృద్ధి చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

వార్తకు స్పందన.. పాఠశాల పేరు తొలగింపు!

వార్తా కథనంతో స్పందించిన విద్యాశాఖ అధికారులు

నిబంధనల అమలుపై చర్యలు



కరీంనగర్, నేటిధాత్రి: కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలోని ప్రైవేట్ పాఠశాలల పేర్ల వ్యవహారంపై ప్రచురితమైన వార్తకు మండల విద్యాశాఖ అధికారులు స్పందించారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల పేర్లను వినియోగిస్తున్నారంటూ గతంలో వెలుగులోకి తీసుకువచ్చిన అంశంపై అధికారులు స్పందించి, సంబంధిత పాఠశాల పేరును తొలగించే చర్యలు చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. దీనిపై స్పందించిన మండల విద్యాశాఖ అధికారి సంబంధిత పాఠశాల పేరు తొలగింపునకు చర్యలు తీసుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వహణలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన బాధ్యత యాజమాన్యాలపై ఉందని, విద్యాశాఖ అధికారులు కూడా నిరంతర పర్యవేక్షణ చేపట్టి, నిబంధనల ఉల్లంఘనలకు తావులేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తే అధికార యంత్రాంగం స్పందించి చర్యలు తీసుకుంటుందనేందుకు ఈపరిణామం నిదర్శనంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

మహోదయ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహణ

చందుర్తి, నేటిధాత్రి: చందుర్తి మండలంలోని లింగంపేట మహోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ ఉపాధ్యాయుల బాధ్యతలను నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులైన పంచె, ధోతీలతో పాఠశాలకు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తరగతి గదుల్లో క్రమశిక్షణను పాటించేలా, తోటి విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ బాధ్యతలను చక్కగా నిర్వర్తించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఉపాధ్యాయుల బాధ్యతలు ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కలిగింది. అంతేకాకుండా వారిలో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏనుగుల రేణుక, కాముటం స్వప్న, ఇందూరి సౌమ్య, మెంగళి కవిత, మునీరా, విద్యార్థులు పాల్గొన్నారు.

అలియాబాద్‌లో పాడి పశువులకు ఉచిత వైద్య శిబిరం

62 పశువులకు గర్భధారణ పరీక్షలు..

ఉచితంగా మందుల పంపిణీ...



పరకాల, నేటిధాత్రి: జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం పరకాల మండలం అలియాబాద్ గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ సనత్ కుమార్ వటేల్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరకాల ఏడీ డాక్టర్ వెంకటేశం మాట్లాడుతూ విజయిరాంజీ పథకంలో భాగంగా రైతులు పశువుల పాకలు నిర్మించుకోవడంతో పాటు పచ్చిగడ్డి సాగు చేసుకోవచ్చని తెలిపారు.పశువైద్య అధికారి డాక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ రైతులు గోపాలమిత్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పశువులు ఎదకు వచ్చినప్పుడు లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయించడం ద్వారా మేలుజాతి ఆడదూడల ఉత్పత్తిని పెంచుకోవచ్చన్నారు.దూడలకు నట్టల నివారణ మందులు వేయించాలని,పశుగ్రాసం సాగుపై రైతులు దృష్టి సారించాలని తెలిపారు.పాడి పశువుల పెంపకంతో పాల దిగుబడి పెరిగి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చన్నారు.శిబిరంలో మొత్తం 62 పశువులకు గర్భధారణ పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో పశువైద్యాధికారులు డాక్టర్ వినయ్,డాక్టర్ విక్రమ్,సూపర్‌వైజర్ ప్రకాష్‌రెడ్డి,గోపాలమిత్రులు కుమార్,హన్మంతరావు,పశువైద్య సిబ్బంది లాల్‌సింగ్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ ప్ ఆది శ్రీనివాసు ని కలిసిన నూతన పాలకవర్గం.



తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండలం నుంచి ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం మరియు సిరిసిల్ల గ్రామాల మార్కెట్ కమిటీ మెంబర్స్ ఈరోజు వేములవాడలోని ఆది శ్రీనన్న క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆది శీను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజల దృష్టిలో పెట్టుకుని అనేక సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నారని ప్రజల అభివృద్ధి ధ్యేయంగా చేస్తున్నారని. అలాగే కొత్తగా నియమించబడిన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న ప్రతి కార్యకర్త ను దృష్టిలో ఉంచుకొని కష్ట సమయంలో కాంగ్రెస్ ను. వీడకుండా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని పార్టీ నిబంధతకు కష్టపడిన పనిచేసిన వారిని పార్టీ ఎప్పటికైనా గుర్తిస్తుందని. అలాగే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మీపై మరింత బాధ్యతతో పాలకవర్గాన్ని మీకు అప్పగించడంతో పాటు మీకు మరింత బాధ్యత పెరుగుతుందని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఏ కష్టం వచ్చినా ఎప్పుడు ముందుండి నడిపించే విధంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడాలని అలాగే ప్రజల్లో మన ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేసేలా బాధ్యత మనంతపై మరింతగా పెరుగుతుందని ప్రజలకు అన్ని విషయాలు తెలియజేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సత్తు శ్రీనివాస్ రెడ్డి. ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు

మలిదశ ఉద్యమకారునికి దక్కిన గౌరవం

ఫోరం మండల గౌరవ అధ్యక్షుడిగా నిమ్మల సారయ్య

మలిదశ ఉద్యమంలో ముందుండి పోరాడిన నాయకుడికి సముచిత గౌరవం...

చిట్యాలలో జరిగిన మూడు మండలాల సదస్సులో ఏకగ్రీవ ఎన్నిక - 22న మేడారం పాదయాత్రకు పిలుపు...



మొగులపల్లి, నేటిధాత్రి: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో ముందు వరుసలో నిలిచి పోరాడిన, సబ్బండ వర్గాలను చైతన్యవంతం చేసి ఉద్యమంలోకి తీసుకువచ్చిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగులపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మల సారయ్యకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సముచిత గౌరవం దక్కింది.మగులపల్లి మండల గౌరవ అధ్యక్షుడిగా నిమ్మల సారయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.బుధవారం చిట్యాల మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు జన్నే.యుగంధర్ అధ్యక్షతన జరిగిన టేకుమట్ల, మొగులపల్లి, చిట్యాల మూడు మండలాల స్థాయి సదస్సులో ఈ ఎన్నిక జరిగింది. మొగులపల్లి మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు మండల రవీందర్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పున్నం రవి, భూపాలపల్లి డివిజన్ అధ్యక్షుడు పైడిపల్లి రమేష్, జిల్లా నాయకులు కత్తి సంపత్, విద్యార్థి సంఘం నాయకులు గుర్రాల సుమన్ రెడ్డి లు హాజరయ్యారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ఉద్యమకారుల హక్కుల కోసం న్యాయబద్ధంగా పోరాడేందుకే ఈ ఫోరం పనిచేస్తుందని, ఈ నెల 22న మేడారం సమ్మక్క - సారలమ్మ తల్లుల సన్నిధిలో జంపన్న వాగు నుండి గద్దెల వరకు చేపట్టనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం నూతనంగా ఎన్నికైన నిమ్మల సారయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు.

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేతి బచావ్ అభియాన్ కార్యక్రమం



కరీంనగర్, నేటిధాత్రి: కరీంనగర్ జిల్లా రామడుగు మండలం దత్తోజీపేట, వన్నారం గ్రామ పంచాయతీలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేతి బచావ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. ఈకార్యక్రమంలో రైతులు సేంద్రీయ ఎరువులు వినియోగించడం వల్ల నేల సారవంతంగా ఉంటుందని సూచించారు. నీరు, ఇతర వనరుల సంరక్షణ, సుస్థిర పోషక యాజమాన్యాన్ని పాటిస్తూ సహజ వ్యవసాయాన్ని అవలంబించేలా రైతులకు తగు సూచనలు సూచించారు. అదేవిధంగా రానున్న ఎల్నినో ప్రభావ పరిస్థితుల వలన రైతులందరూ కూడా నీటి వసతులకు అనుగుణంగా ఆరుతడి పంటలను సాగు చేయలని తెలిపారు. ఈకార్యక్రమంలో కేవికే జమ్మికుంట శాస్త్రవేత్తలు శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్, మండల వ్యవసాయ అధికారి ప్రభావతి, విద్యుత్ శాఖ ఏఈ కమలేశ్, వన్నారం గ్రామ సర్పంచ్ గుంట ఓదెలు , ఉప సర్పంచ్ బండారి లక్ష్మన్, వ్యవసాయ విస్తరణ అధికారులు సుమంజలి అనూష, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పాపాయి పల్లి గ్రామంలో బోరు మోటర్ ప్రారంభం.



తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండలం పాపయ్యపల్లి గ్రామంలో యాదవ సంఘానికి బోరు మోటారు ప్రారంభించిన జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డివెని గోపి మాట్లాడుతూగౌరవ పార్లమెంటు సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ ఎంపీ గారి నిధులతో పాపయ్య పల్లె గ్రామానికి యాదవ సంఘానికి బోరు ప్రారంభించడానికి ఎంపీ ల్యాండ్ నిధులతో బోరు మోటర్ ప్రారంభించామని ఈ సందర్భంగా తెలియజేస్తూ పాపాయిపల్లి గ్రామంలో యాదవ సంఘానికి నీటి వసతి సౌకర్యార్థం గ్రామ ప్రజలు మరియు నాయకుల ఆధ్వర్యంలో బండి సంజయ్ గారికి విన్నవించడం జరిగిందని తదనంతరం అడిగిన వెంటనే ఎంపీ నిధుల ద్వారా నీటి బోరు మంజూరుకు నిధులు కేటాయించడం జరిగిందని ఈ సందర్భంగా ఈరోజు నీటి బోరు మోటారు ప్రారంభించడం జరిగిందని ఇందుకుగాను గ్రామ ప్రజలు యాదవ సంఘం సభ్యులు కుల సంఘాల వారు హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో. రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డి వేణి గోపి. అంకిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ రాజిరెడ్డి. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కోస్ని వినయ్. గ్రామ సర్పంచ్ చెన్నవేని పరుశరాములు. ఉప సర్పంచ్ గోగు అనిల్ యాదవ్. సంఘం అధ్యక్షులు చెన్నవేని తిరుపతి. బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు బొజ్జ ఆంజనేయులు. వార్డు మెంబర్లు. యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు ఏడాది పాటు ఉచితంగా తాగునీరు



తంగళ్లపల్లి, నేటిధాత్రి: మండలంలోని సారంపల్లి ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు బోనుగాని రంజిత్ యాదవ్ ఏడాది పాటు ఉచితంగా తాగునీరు అందించేందుకు ముందుకొచ్చారు. విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా తన వంతు సహాయంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రంజిత్ యాదవ్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం.



తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం పురస్కరించుకొని అందులో భాగంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా అధికారులు గా బాధ్యతలు నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు. ఈ నందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాల నిర్వహణ తరగతుల బోధన. హాజరు నమోదు క్రీడ కార్యక్రమాల తదితర బాధ్యతలను విద్యార్థుల స్వయంగా నిర్వహించారు. బాధ్యత అంతే ఏమిటో ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకున్నారని. విద్యార్థుల నాయకత్వ లక్షణాల. ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశమని విద్యార్థులు అద్భుతంగా బాధ్యతలు నిర్వహించారని. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాలలో. గుగ్గిళ్ళ శ్రీకర్ మండల విద్యాధికారిగా. నల్లగొండ చరణ్ ప్రధానోపాధ్యాయుడిగా. తోకల అఖిల్ శ్రీయాన్స్. పి ఈ టీ గా. వ్యవహరించారని. అలాగే శ్రీకర్ పాఠశాల పనిచేసిన ఉపాధ్యాయుల పని తీరుపై ఆరా తీశారని విద్యార్థులు హాజరు శాతాన్ని పరిశీలించారని. పాఠశాలలో కొద్దిసేపు తన గొంతుతో పాటలు పాడి విద్యార్థుల్లో పాఠశాల ఉపాధ్యాయులు ఉత్సాహం విద్యార్థులు అందరూ పాఠశాలకు ప్రతిరోజు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులకు తెలియజేస్తూ మధ్యాహ్నం భోజనానికి సంబంధించిన మెనూ ప్రకారం విద్యార్థుల భోజనం అందిస్తున్నారా లేదా అని ఉపాధ్యాయుల ను అడిగి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంఘం రాజేష్. ఉపాధ్యాయులు కుడం ప్రశాంతి. వివి గుగ్గిళ్ళ భవాని. విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకుల్లో మధ్య దళారుల వ్యవస్థను రద్దు చేయాలి

▸▸సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



భూపాలపల్లి, నేటిధాత్రి: టేకుమట్ల మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్, కాకతీయ గ్రామీణ బ్యాంకుల్లో మధ్య దళారుల వ్యవస్థను తక్షణమే రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకుల్లో రైతులకు అందాల్సిన రుణాలు, ఇతర బ్యాంకింగ్ సేవల విషయంలో కొంతమంది మధ్య దళారులు జోక్యం చేసుకుంటూ రైతుల నుంచి అధిక వడ్డీలు, అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికే వ్యవసాయ పెట్టుబడుల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు, ఇటువంటి మధ్య దళారుల కారణంగా మరింత అప్పుల భారానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు బ్యాంకుల ద్వారా నేరుగా సేవలు అందించాల్సిన అధికారులు, మధ్య దళారులకు సహకరిస్తున్నారనే ఆరోపణలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. బ్యాంకులకు వచ్చే రైతులను దళారుల వద్దకు పంపకుండా, వారికి అవసరమైన రుణాలు, బ్యాంకింగ్ సేవలను పారదర్శకంగా అందించాలని సూచించారు.మధ్య దళారులు రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అధిక వడ్డీల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించాలని అన్నారు. రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.యూనియన్ బ్యాంక్, కాకతీయ గ్రామీణ బ్యాంకుల ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి బ్యాంకుల్లో మధ్య దళారుల జోక్యాన్ని పూర్తిగా అరికట్టాలని, రైతులకు నేరుగా బ్యాంకింగ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు సంగి అంజయ్య సంగీరాజు గుర్రపు శంకర్ పాల్గొన్నారు

సీతారాంపురంలో కోతుల బెడద.. మున్సిపల్ అధికారులు స్పందించాలి

▸▸జనగాం శ్రీధర్ గౌడ్ విజ్ఞప్తి



పరకాల, నేటిధాత్రి: పరకాల మున్సిపాలిటీలో విలీనమైన సీతారాంపురం గ్రామంలో కోతుల బెడద రోజురోజుకు పెరుగుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ హైదరాబాద్ జిల్లా రవాణా ఆటో మొబైల్స్ కార్మిక విభాగం అధ్యక్షుడు జనగాం శ్రీధర్ గౌడ్ అన్నారు.కోతుల సమస్యపై మున్సిపల్ అధికారుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన కనిపించడం లేదని,ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.కోతుల బెడదతో గ్రామ ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను అధికారులు నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు.మున్సిపల్ అధికారుల ద్వారా సమస్య పరిష్కారం కాకపోతే గ్రామ ప్రజలందరం ఇంటింటికి చందాలు వేసుకుని,సంబంధిత అధికారుల సహకారంతో కోతులను పట్టించే ఏర్పాట్లు చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జనగాం శ్రీధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

వంద పడకల ఆసుపత్రి వద్ద రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలి

▸▸ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేసిన ప్రజా సంక్షేమ వేదిక



పరకాల, నేటిధాత్రి: పరకాల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆర్టీసీ బస్సులకు రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలని ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షుడు మడికొండ రఘుపతి కోరారు. ఈ మేరకు పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్‌కు ప్రజా సంక్షేమ వేదిక బృందం వినతిపత్రం అందజేసింది.ఈ సందర్భంగా మడికొండ రఘుపతి మాట్లాడుతూ హనుమకొండతో పాటు వివిధ ప్రాంతాల నుంచి ఆసుపత్రిలో విధులు నిర్వహించే ఉద్యోగులు బస్సుల్లో రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు.అదేవిధంగా పరకాల చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రతిరోజూ అనేకమంది రోగులు,వారి కుటుంబ సభ్యులు బస్సుల్లో ఆసుపత్రికి వస్తుంటారని పేర్కొన్నారు.ఆసుపత్రి వద్ద బస్సులు ఆగకపోవడంతో ఉద్యోగులు,రోగులు,ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రజలు,ఆసుపత్రి సిబ్బంది సౌకర్యార్థం 100 పడకల ఆసుపత్రి వద్ద అన్ని ఆర్టీసీ బస్సులకు రిక్వెస్ట్ స్టాప్ సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంక్షేమ వేదిక నాయకులు పుచ్చ సమ్మయ్య,సంగు రాజు,బోయిన రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

24 డిమాండ్ల అమలుకు ఏఐటీయూసీ నిరాహార దీక్షలు

▸▸రూ.60 వేల కోట్ల బకాయిని ప్రభుత్వం వెంటనే చెల్లించాలి...

▸▸సింగరేణి యాజమాన్యం అగ్రిమెంట్లకు వెంటనే సర్కులర్లు జారీ చేయాలి...

▸▸ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్...



భూపాలపల్లి, నేటిధాత్రి:
సింగరేణి యాజమాన్యంతో ఇటీవల స్ట్రక్చర్ మీటింగ్లో జరిగిన చర్చల్లో అంగీకరించిన 24 డిమాండ్లను వెంటనే అమలు చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్ డిమాండ్ చేశారు. కార్మిక అగ్రిమెంట్లను వెంటనే అమలు చేయాలని కోరుతూ.. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయాల ఎదుట రెండు రోజులపాటు నిరాహార దీక్షలు చేపట్టారు.
ఈ దీక్షలను ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై దీక్షలను ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్ట్రక్చర్ మీటింగ్లో అంగీకరించిన డిమాండ్ల అమలుకు తక్షణమే సర్కులర్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో యాజమాన్యంతో ఒప్పందం కుదిరిన వెంటనే అమలు ప్రక్రియ ప్రారంభమయ్యేదని, ప్రస్తుతం అంగీకరించిన డిమాండ్ల సాధన కోసం కూడా మళ్లీ పోరాటాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.
మారుపేర్ల సమస్యను నెల రోజుల్లో పరిష్కరించడం, డిపెండెంట్ ఉద్యోగాల ఉత్తర్వులు జారీ చేయడం, కార్మికులకు ఇంటి స్థలాలు కల్పించడం, డిస్మిస్ కార్మికులకు మరో అవకాశం ఇవ్వడం వంటి హామీలు అమలుకు నోచుకోలేదని విమర్శించారు.సింగరేణి సంస్థపై ప్రభుత్వాల జోక్యం పెరిగిపోవడంతో సంస్థ అప్పుల భారం రూ.60 వేల కోట్లకు చేరిందని, కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించలేని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. సంస్థను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోకుండా పరిరక్షించాలని, ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించి సింగరేణి నిధులను సంస్థ అభివృద్ధి, కార్మిక సంక్షేమానికే వినియోగించాలని కోరారు. వెంకటాపురంపీవీఎన్ఆర్ ఓసీ ఏర్పాటుకు ఏఐటీయూసీ కృషి చేస్తుంటే, కొందరు రాజకీయ నాయకులు అడ్డంకులు సృష్టించడం సరికాదన్నారు. రామప్ప ఆలయానికి, పీవీఎన్ఆర్ ఓసీకి మధ్య సుమారు ఆరు కిలోమీటర్ల దూరం ఉందని, ఈ అంశంపై అనవసర అభ్యంతరాలు వ్యక్తం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. 1942 నుంచి సింగరేణి కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతోందని, లాభాల వాటా, బోనస్, ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు వంటి హక్కులు పోరాటాల ఫలితంగానే సాధించుకున్నామని పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో ఇతర సంఘాలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.యాజమాన్యం వెంటనే 24 డిమాండ్ల అమలుకు సర్కులర్లు జారీ చేసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని రమేష్ హెచ్చరించారు.
ఈ దీక్ష కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు గురుజు పెళ్లి సుధాకర్ రెడ్డి, నూకల చంద్రమౌళి, రవికుమార్, ఫిట్ కమిటీ నాయకులు కృష్ణారెడ్డి, ఎల్ శంకర్, పి శ్రీను, కార్తీక్ , హాస్పిటల్ రమేష్ తో పాటు 100 మంది కార్మికులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా చేయూత పెన్షన్స్

▸▸దుగ్గొండిలో 716 మంది లబ్ధిదారులకు నూతన పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

▸▸నెలాఖరులోపు పెండింగ్ దరఖాస్తులన్నీ పరిష్కరిస్తామని హామీ

▸▸నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



దుగ్గొండి, నేటిధాత్రి: పేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం 'చేయూత' పింఛన్ల కార్యక్రమాన్ని అమలు చేస్తోందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల సముదాయం వద్ద స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 716 మంది నూతన లబ్ధిదారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2004లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున పింఛన్లు అందించి పేదలను ఆదుకుందని, మళ్లీ ఇప్పుడు ప్రజా ప్రభుత్వ హయాంలోనే అంతటి స్థాయిలో అర్హులకు పింఛన్లు అందుతున్నాయని పేర్కొన్నారు. నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే 5 వేల మందికి కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. దుగ్గొండి మండలంలో మొత్తం 918 మంది దరఖాస్తు చేసుకోగా, 716 మందికి మంజూరయ్యాయని, సాంకేతిక కారణాలతో పెండింగ్‌లో ఉన్న మిగిలిన 202 దరఖాస్తులను ఈ నెలాఖరులోపు సరిచేసి అర్హులందరికీ పింఛన్లు అందిస్తామని హామీ ఇచ్చారు.గతంలో పెన్షన్లు 6578 ఉండగా 716 కొత్తగా మంజూరి అయ్యాయి.గతంలో ఉన్న 6578 పెన్షన్లకు 1 కోటి 53 లక్షల 37 వేల 248 రూపాయలు వస్తుండగా ప్రస్తుతం నూతనంగా మంజూరైన 716 మంది లబ్ధిదారులకు 18 లక్షల 31 వేల 456 రూపాయలు వస్తున్నాయి. మండలానికి మొత్తం 6578 పెన్షన్లకు గాను 1 కోటి 71 లక్షల 68 వేల 704 రూపాయలు లబ్ధిదారులకు పెన్షన్ రూపంలో ప్రభుత్వం ఇవ్వనుంది.



▸▸కేటగిరీల వారీగా మంజూరైన పింఛన్లు.... వితంతు పింఛన్లు: 387, దివ్యాంగులు: 194 ,కల్లుగీత కార్మికులు: 63,అన్ మ్యారీడ్ సింగిల్ మహిళలు:8,ఒంటరి మహిళలు 45,చేనేత కార్మికులు: 19,: 8 మొత్తం 716 మంజూరి అయ్యాయి.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, తహసీల్దార్ సమ్మక్క, ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి, సొసైటీ చైర్మన్లు తోకల శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల కుమారస్వామి గౌడ్, ఇంగోలే రాజేశ్వర్ రావు, చెన్నూరి కిరణ్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ చుక్క రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఏదెల్లి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇంగే రామారావు, అజ్మీర ధంజ్యా నాయక్, సర్పంచులు కామిశెట్టి ప్రశాంత్, వేముల ఇంద్రదేవ్, బూర రాధిక హేమచంద్ గౌడ్, పొగాకు శోభారాణి వెంకటేశ్వర్లు గౌడ్, డ్యాగం సుజాత సుధాకర్, కూరతోట స్వప్న సురేష్, కొలుగూరి సుజాత, బాధరగాని రమ రమేష్, పసుల సునంద సదానందం, అజ్మీర నిర్మల వంశీ, బుర్రి రాంబాబు, బండారి రమేష్, సుఖినే నాగరాజు, గోగుల శ్రీనివాస్ రెడ్డి, రాస రమా చేరాలు, అలీమా చిరంజీవి, మోడెం శ్రీలత మల్లేష్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా దివ్య పడిపూజ మహోత్సవం

▸▸రెండో రోజుకు చేరుకున్న షడ్వింశతి మండల పూజలు...

▸▸దాతలుగా నర్సంపేట జర్నలిస్టులు,పబ్బా సృజన శ్రీనివాస్ గుప్తా దంపతులు...

▸▸కన్నుల పండుగగా అయ్యప్పకు అష్టాభిషేకాలు.. మహా అన్నదానం...





నర్సంపేట, నేటిధాత్రి: వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న 26వ షడ్వింశతి మండల పూజా మహోత్సవాలు మంగళవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ ఆధ్వర్యంలో వేకువజామునే మహా ధ్వజారోహణ నిర్వహించారు.మండల పూజల్లో భాగంగా నిర్వహించిన మొదటి పడిపూజకు పబ్బా సృజన--శ్రీనివాస్ గుప్తా దంపతులు, నర్సంపేట ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు దాతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల బృందం స్వామివారికి అష్టాభిషేకాలు, పంబా ఆరాట్టు, పుష్పాభిషేకాలను కన్నుల పండుగగా నిర్వహించారు. పదునెట్టాంబడిపై కర్పూర హారతుల నడుమ జ్యోతి స్వరూపుడిగా దర్శనమిచ్చిన అయ్యప్పస్వామిని చూసి భక్తులు పులకించిపోయారు. ఆలయ ప్రాంగణమంతా శరణుఘోషతో మారుమోగింది. అనంతరం నర్సంపేట డివిజన్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణకు పరిసర గ్రామాల నుంచి మాలధారులు, భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ మాట్లాడుతూ.. ఆలయ స్థలదాత, గత 25 ఏళ్లుగా అన్నదానంతో పాటు పలు సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న దేవునూరి అంజయ్య ఆకాంక్ష మేరకు, ఆలయంలో స్వచ్ఛందంగా సేవలందిస్తున్న ఉత్తమ సేవకులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించామన్నారు. డిసెంబరు 27 వరకు సాగే మండల పూజా మహోత్సవాల్లో మాలధారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. దాతలుగా వ్యవహరించిన జర్నలిస్టులను, పబ్బా కుటుంబ సభ్యులను, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులను కమిటీ తరపున అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మేనేజర్ దేశ్ రాము, జర్నలిస్టులు కందుల జ్యోతి శ్రీనివాస్ గౌడ్, బుర్ర విమల--వేణు గౌడ్, కోదాటి గోపాలకృష్ణ, కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్, తాళ్లపెల్లి కృష్ణ గౌడ్, వేములపల్లి వెంకటరామయ్య, జెట్టబోయిన సాంబమూర్తి, సౌదారపు మధు, మేదరబోయిన శ్రీనివాస్, తాళ్లపెల్లి చంద్రమౌళి, జనగాం ప్రవీణ్ కుమార్, కంచర్ల కుమార్, శీలం రమేష్, మల్యాల ప్రవీణ్ కుమార్ కుటుంబ సభ్యులు, కమిటీ సభ్యులు దేవునూరి అంజయ్య, శ్రీరాం ఈశ్వరయ్య, మాదారపు చంద్రశేఖరం, బండారుపల్లి చెంచారావు, ఇరుకుల్ల వీరలింగం, దుబ్బ రమేష్, పబ్బా రమేష్, పాలకుర్తి శ్రీనివాస్, శ్రీరాముల శంకరయ్య, మిడిదొడ్డి బాబురావు, చింతల సాంబరెడ్డి, చకిలం కృష్ణమూర్తి, అనంతుల రామనారాయణ, తక్కెళ్లపల్లి యుగంధర్ రావు, మాదారపు రవీందర్, ఇరుకుల్ల కోటేశ్వరరావు, మల్యాల రాజు, దొడ్డ వేణు మనోహర్, మాల రాజేష్, సైఫా రవి, శ్రీరాం కిరణ్, సింగిరికొండ వేణుగోపాల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పరకాల నియోజకవర్గ అభివృద్ధికి రూ.40.95 కోట్ల నిధులు



▸▸పలు అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపనలు.. ప్రారంభోత్సవాలు...

▸▸హెచ్ఏఎం పథకంలో రహదారుల నిర్మాణం.. చేయూత పింఛన్ల పంపిణీ..

ఇందిరా మహిళా డెయిరీ పాల సేకరణ కేంద్రానికి శ్రీకారం...



గీసుకొండ, నేటిధాత్రి: పరకాల నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దానసరి అనసూయ (సీతక్క) అన్నారు. నియోజకవర్గ పరిధిలో రూ.40.95 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంగళవారం ఆమె శంకుస్థాపనలు చేయడంతో పాటు, పూర్తయిన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ఏఎం పథకం కింద చేపట్టనున్న రహదారుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అర్హులైన లబ్ధిదారులకు చేయూత పింఛన్లను పంపిణీ చేశారు. పరకాలలో ఇందిరా మహిళా డెయిరీ పాల సేకరణ కేంద్రం, సంబంధిత భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. పలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, మాజీ ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, కుడా చైర్మన్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు హాజరయ్యారు.

రైతు ప్రభుత్వం పేరుతో రైతు నడ్డి విడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



▸▸ప్రభుత్వం, దళారులు కలసి రైతులను దోచుకుంటున్నారు

▸▸వరి ధాన్యం కొనుగోళ్లను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలి

▸▸నిరసన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ప్రభాకర్ యాదవ్ డిమాండ్

కరీంనగర్, నేటిధాత్రి: భారతీయ జనతా పార్టీ రామడుగు మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిరసన కార్యక్రమం నిర్వహించి,తహశీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ ఐకెపి సెంటర్లలో,ఫ్యాక్స్ లో, కల్లాల దగ్గర రైతులు వరిధాన్యం పోసి నెల రోజులు గడుస్తున్న ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో దళారుల చేతుల్లో రైతులు మోసపోతున్నారని ఆవేదన చెందుతున్నారని అన్నారు. దళారులు,అధికారులు,ఎమ్మెల్యే అందరూ కలసి రైతులను మద్దతు ధర రాకుండా రైతులను ఆర్థికంగా నష్టపోయేలా చేస్తున్నారని ఆరోపించారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని, వరిధాన్యం కొనుగోలును ప్రారంభించడం లేదని, రైతులకు బోనస్ ఇవ్వలేకనే ప్రభుత్వం తూకం మొదలుపెట్టడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే వరిధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు శ్రీనివాస్, బండ తిరుపతి రెడ్డి,మహిళ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు మామిడిపెల్లి చైతన్య,మండల ప్రధాన కార్యదర్శి పోచంపెల్లి నరేష్,భారీ ఎత్తున కార్యకర్తలు తరలివచ్చారు.

రోడ్డుపై కంకర రాళ్లు.. వాహనదారులకు ఇబ్బందులు.

అధికారుల చర్యలు శూన్యం!



బాలానగర్, నేటిధాత్రి: జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలంలోని పెద్దాయపల్లి చౌరస్తా నుంచి ఉడిత్యాల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై కంకర రాళ్లు పడుతుండటంతో
వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గంలో కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ల నుంచి రాళ్లు రోడ్డుపై జారిపడుతున్నాయి.
టిప్పర్లలో పరిమితికి మించి కంకర నింపుకొని, సరైన జాగ్రత్తలు తీసుకోకుండా తరలిస్తుండటంతో ఈ సమస్య తలెత్తుతోందని వాహనదారులు చెబుతున్నారు. రోడ్డుపై అక్కడక్కడా కంకర రాళ్లు పేరుకుపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రయాణించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వేగంగా వచ్చే వాహనాలు కంకరపై నుంచి వెళ్లే సమయంలో అదుపుతప్పే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో రోడ్డుపై పడిన రాళ్లు సరిగా కనిపించకపోవడంతో ప్రమాదాల ముప్పు మరింత ఎక్కువగా ఉంటుందని అంటున్నారు. ఇప్పటికే ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు అప్రమత్తంగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొంటున్నారు. కంకర తరలించే టిప్పర్ యజమానులు వాహనాల్లో కంకర నింపే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లోడుపై కవర్లు కప్పి రాళ్లు రోడ్డుపై పడకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు ఈ రహదారిని పరిశీలించి రోడ్డుపై పడిన కంకరను తొలగించడంతోపాటు నిర్లక్ష్యంగా కంకర తరలిస్తున్న టిప్పర్ యజమానులపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రిలే దీక్షలు చేస్తున్న శాతవాహన యూనివర్సిటీ జేఏసీ నాయకులకు సంఘీభావం తెలియజేసిన మేడిపల్లి సత్యం



కరీంనగర్, నేటిధాత్రి: కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ ప్రధాన గేటు వద్ద గత ఐదు రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్న శాతవాహన యూనివర్సిటీ జేఏసీ నాయకులకు సంఘీభావం తెలియజేసిన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం. ఈసందర్భంగా మేడిపల్లి సత్యం హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డితో, లా సెట్ మరియు పీజీ సెట్ కు సంబంధించినటువంటి పాండురంగారెడ్డితో సాయంకాలం వరకు శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కి సర్కులర్ పంపించడం జరుగుతుందని జేఏసీ నాయకులకు హామీ ఇవ్వడం జరిగిందని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు లింగంపల్లి మహేష్, ఎన్విఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్, యోగి మనిచరణ్, రాణీ, మమత, దివ్య, శిరీష, తదితరులు పాల్గొన్నారు

దేవాదుల కాల్వ పనులను వెంటనే పూర్తి చేయాలి

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, నీటిపారుదల అధికారులకు అఖిలపక్ష కమిటీ వినతి



నర్సంపేట, నేటిధాత్రి: జె. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం ప్యాకేజీ--5 ఎడమ ప్రధాన కాల్వ (ఎల్ఎంసీ) డీసీ--3 ఉపకాల్వ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని అఖిలపక్ష కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో పాటు నర్సంపేటలోని దేవాదుల ప్రాజెక్టు పర్యవేక్షక ఇంజినీర్ కార్యాలయంలో డీఈ, ఈఈలకు కమిటీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, బీఆర్ఎస్ నాయకుడు చింతపట్ల సురేష్ మాట్లాడుతూ.. నల్లబెల్లి మండలం గొల్లపల్లె నుంచి దబ్బరిపేట, మేడపల్లి, రామారావు తండా, నర్సింగాపురం, ఇటుకలపల్లి, ఆకుల తండా, ఎనగల్ తండా, ముత్తోజిపేట, రాజుపేట మీదుగా దామెర చెరువు వరకు 11.905 కిలోమీటర్ల మేర ఈ కాల్వను ప్రతిపాదించారన్నారు. సుమారు 5 వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ పనులను కాంట్రాక్టర్ ఆరేళ్ల క్రితమే అసంపూర్తిగా వదిలేశారని ఆరోపించారు. ఫలితంగా ఈ సీజన్‌లో సాగునీరందక పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే యాసంగి, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. సంబంధిత గుత్తేదారు, నీటిపారుదల శాఖ అధికారులపై ఒత్తిడి తెచ్చి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, తద్వారా రైతులకు సాగు, తాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం నాయకులు లింగదారి శంకర్, నూకలమరి సదానందం, వాడుకార్ చందర్రావు, గొర్రె మొగిలి, బీఆర్ఎస్ నాయకులు భూక్య వీరన్న, పిట్టల శ్రీను, మండల రాజమౌళి, సీపీఎం అనుబంధ రైతు సంఘం నాయకులు గోనె మల్లయ్య, పెండ్యాల సారయ్య, అన్వర్ తదితర రైతులు పాల్గొన్నారు.

నూతన చేయూత పింఛన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ

సీతక్క చేతుల మీదుగా లబ్ధిదారులకు పత్రాల అందజేత



గీసుగొండ, నేటిధాత్రి: గీసుగొండ, సంగెం మండలాల పరిధిలోని టెక్స్టైల్ పార్కు సమీపంలోని మైదానంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క నూతన చేయూత పింఛన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు గీసుగొండ గ్రామానికి చెందిన నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు ఈ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాడి శివ, జిల్లా నాయకులు తుమ్మలపల్లి శ్రీనివాస్, దౌడు భరత్, మాజీ ఎంపీటీసీ, గ్రామ పార్టీ అధ్యక్షుడు దౌడు ప్రవీణ్‌కుమార్, మండల నాయకులు ఎండీ జావీద్, తాటికొండ నరేందర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలకు పీజీ సీట్లు

ప్రసూతి, స్త్రీల వైద్య విభాగంలో చేరిన తొలి విద్యార్థిని డాక్టర్ టి. శ్వేత



నర్సంపేట, నేటిధాత్రి: నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాల అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం (కేఎన్ఆర్‌యూహెచ్ఎస్) నిర్వహించిన మొదటి విడత కౌన్సెలింగ్‌లో కళాశాలకు మూడు పోస్టు గ్రాడ్యుయేట్ సీట్లు కేటాయించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సంధ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో సాధారణ వైద్యం (జనరల్ మెడిసిన్) విభాగానికి 1, ప్రసూతి మరియు స్త్రీల వైద్య విభాగానికి (ఓబీజీ) 2 సీట్లు మంజూరయ్యాయన్నారు. ఈ మేరకు ప్రసూతి, స్త్రీల వైద్య విభాగంలో మొదటి పీజీ విద్యార్థినిగా డాక్టర్ టి. శ్వేత బుధవారం కళాశాలలో చేరారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థినిని ప్రిన్సిపాల్ అభినందిస్తూ.. భవిష్యత్తులో కళాశాలలో మరిన్ని పీజీ కోర్సులు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు (మెడికల్ సూపరింటెండెంట్) డాక్టర్ ఎం. దామోదరి బాయి, ఉప ప్రిన్సిపాళ్లు డాక్టర్ ఎస్. శ్రీదేవి (విద్యావిభాగం), డాక్టర్ ఎస్. లక్ష్మీనారాయణ (పరిపాలన), విభాగాధిపతి డాక్టర్ పూనమ్ కుమారి ఝా, సహ ఆచార్యులు డాక్టర్ సుజాత పొంబి, పరిపాలనాధికారి (ఏడీ) శ్రీనివాస్, ఆరోగ్య విద్యాబోధకులు టి. విజయ్‌కుమార్, సీనియర్ సహాయకులు రాజేష్ ఖన్నా, జూనియర్ సహాయకులు సుచరిత తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ దంపతులు



ముత్తారం, నేటిధాత్రి: ముత్తారం మండల కేంద్రంలోని వెంకట లక్ష్మీ గార్డెన్ లో కేశన పల్లి గ్రామానికి తాత గౌరయ్య పుత్రుడు అజయ్ – సుస్మిత వివాహ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ శైలజ దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమం లో ముత్తారం సర్పంచ్ సుధాటి రవీందర్ రావు మాజీ సర్పంచ్ నూనె కుమార్ గుజ్జుల రాజి రెడ్డి పటేల్ ఓదెలు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు

చార్మినార్ ఎక్స్‌ప్రెస్ కింద పడి వంచనగిరి వ్యక్తి ఆత్మహత్య



గీసుకొండ, నేటిధాత్రి: వరంగల్--చింతలపల్లి రైల్వే స్టేషన్ల మధ్య మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ఘటనలో గీసుకొండ మండలం వంచనగిరి గ్రామానికి చెందిన మెట్టాల యుగంధర్ (43) మృతి చెందారు. రైలు నంబర్ 12760 చార్మినార్ ఎక్స్‌ప్రెస్ కింద పడి ఆయన ఆత్మహత్య చేసుకున్నట్లు వరంగల్ రైల్వే జీఆర్పీ సీఐ నరేశ్‌కుమార్ తెలిపారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. బుధవారం పోస్టుమార్టం అనంతరం మృతుడి కుమారుడు సాయికుమార్‌కు మృతదేహాన్ని అప్పగించినట్లు సీఐ వెల్లడించారు.

పలిమెల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సంకీర్త్



భూపాలపల్లి, నేటిధాత్రి: వార్షిక తనిఖీల్లో భాగంగా భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, పలిమెల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, పరిశుభ్రత, రికార్డులు, వివిధ విభాగాల వనితీరు, సిబ్బంది క్రమశిక్షణ, యూనిఫాం నిర్వహణను పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి విధుల నిర్వహణ, పనితీరు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించి, నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. పెండింగ్ కేసుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, విజిబుల్ పోలీసింగ్, నిఘా పెట్రోలింగ్, కమ్యూనిటీ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలు, ట్రాఫిక్ ఉల్లంఘనల నియంత్రణతో పాటు రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు.ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఈ-సాక్ష్య, డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ దర్యాప్తు వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై సిబ్బంది అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తూ పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింత పెంపొందించాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ గారు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని సూచించారు.ఈ తనిఖీల్లో కాటారం సబ్ డివిజన్ డీఎస్పీ సూర్యనారాయణ, మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, పలిమెల ఎస్ఐ శశాంక్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు..



అమీన్పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలో రూ.3.33 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

నూతన కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత..

అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి..

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..



పాటన్‌చేరు, నేటిధాత్రి: ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రధానంగా నూతనంగా ఏర్పడుతున్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.బుధవారం అమీన్పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలోని వడకపల్లి, పటేల్ గూడా, ఎన్ఎస్ఎల్ కాలనీ, మండే మార్కెట్, తులసి వనం కాలనీలలో రూ.3.33 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ ప్రాంతాల్లో వేగంగా విస్తరిస్తున్న నూతన కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని, పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల అమలులో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాలనీల సంక్షేమ సంఘాలు, స్థానిక ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించడంతో పాటు పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు.పటాన్చెరునియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని, ప్రతి డివిజన్‌లో స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రభుత్వం అందించే నిధులతోపాటు సి ఎస్ ఆర్ ద్వారా నూతన అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ లలితా శ్రావణి, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, డిఈ వెంకటరమణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తులసి రెడ్డి, చంద్రశేఖర్, యునిస్, మల్లేష్, శ్రీకాంత్ రెడ్డి, జగదీష్, సునీత రాజేష్ గౌడ్, శ్రీకాంత్, దాసు, యూసఫ్, జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం పెద్దపేట

ఏఎంసీ చైర్పర్సన్ తిరుపతమ్మ సుధీర్.



నడిగూడెం, నేటిధాత్రి: తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన చేయూత పెన్షన్ల ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొక్క బిక్షపతి తో కలసి పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణలో వితంతులకు ఒంటరి మహిళలకు గీత కార్మికులకు వికలాంగులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు అర్హులైన ప్రతి పేదవారికి చేయూత ఫంక్షన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు సహకారంతో నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని మన గ్రామాన్ని మండలాన్ని కూడా అభివృద్ధి చేయుటకు ఉత్తమ్ దంపతులు అత్యధికంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల కన్వీనర్ బూత్కూరి వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎలకా ఉమారాణి,వార్డు సభ్యులు దున్న శ్రీకాంత్,దున్న లింగయ్య,దున్న మనిషా ప్రదీప్, బాణాల సతీష్ కుమార్,కాసాని సతీష్ శైలజ,గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్, హాయ్ నరేష్ గాడు మంచిగా చేస్తారు కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్ పుల్లపు శ్రీనివాస్, పందిరి వెంకటరెడ్డి,చిల్లంచర్ల సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, కాసాని శివలింగం, బాణాల నాగరాజు, గుండు విజయ రామారావు, కత్తి విజయ్, శ్రీరాముల శ్రీనివాస్, జలాలుద్దీన్, పల్లపు గోపాల్,సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, టిడిపి నాయకులు బూరుగడ్డ థామస్, దేవరంగుల వీరన్న, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, వివోలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

మంచిర్యాల, నేటిధాత్రి:



మంచిర్యాల: మోడల్ స్కూల్లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిన్న ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో సందడి చేశారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేలా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా. ప్రిన్సిపల్ ముత్యం బుచ్చన్న, మాట్లాడుతూ పిల్లల ఎదు గుదలే నాకు గర్వకారణం అని చెబుతూ ఎంతో ఆనందాన్ని పుష్క రించారు. ఉపాధ్యాయులు బాలల దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, సేవాభావం, మంచి నడవడికను అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో చిత్రలేఖన పోటీలు



భూపాలపల్లి, నేటిధాత్రి: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ కె. ఉదయ్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు అని ప్రతీ ఒక్కరూ గ్రంథాలయానికి రావడం ఒక దిన చర్యగా అలవాటు చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయాలతో తనకు ఉన్న అనుభవాలను గుర్తు చేసుకుంటూ ఈ పోటీలలో పాల్గొనడానికి వచ్చిన విద్యార్థులందరిని అభినందిస్తూ ప్రతీ ఒక్కరూ ఈ గ్రంథాలయ వారోత్సవాలలో పాల్గొని బహుమతులు పొంది విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి డి.రాజేంద్రప్రసాద్ గ్రంథాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ చల్లూరి మధు 9వ వార్డు కౌన్సిలర్ అప్పం కిషన్ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి డి.రాజేంద్ర ప్రసాద్ లైబ్రేరియన్ శారద, గ్రంథాలయ సిబ్బంది రాకేష్, మంజుల తదితర పాఠకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేటి నుంచి గణిత, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ

నర్సంపేట బిట్స్ కళాశాలలో ఈ నెల 26 వరకు నిర్వహణ

వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి

వరంగల్/నర్సంపేట,నేటిధాత్రి: సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, కస్తూర్బా కేజీబీవీ, ఆదర్శ మోడల్ పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి వరకు బోధిస్తున్న గణిత, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్‌రెడ్డి, జిల్లా విద్యా పర్యవేక్షణ అధికారి (అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్) బి. మహేష్‌నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 19 నుంచి 26వ తేదీ వరకు నర్సంపేటలోని బిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ తరగతులు జరుగుతాయన్నారు.ఆధునిక బోధనా పద్ధతులు, డిజిటల్ అభ్యసన వనరులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించుకునేలా ఉపాధ్యాయులను సన్నద్ధం చేయడమే దీని ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. గణిత ఉపాధ్యాయులకు 'డిజిటల్ అభ్యసన పుస్తకం (ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్)'పై రెండు రోజులు, 'ఖాన్ అకాడమీ'పై ఒక రోజు చొప్పున మొత్తం మూడు రోజుల పాటు రెండు విడతల్లో (స్పెల్స్) శిక్షణ ఇస్తారన్నారు. అలాగే భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు 'స్టెమ్ ఎక్సలెన్స్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, గణిత నైపుణ్యం)'పై ఒక రోజు చొప్పున మూడు విడతల్లో తరగతులు నిర్వహిస్తామని వివరించారు.ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాబితాలో పేర్కొన్న ఉపాధ్యాయులను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం విధుల నుంచి విడుదల చేసి, శిక్షణకు తప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను అందించాలని వారు ఆకాంక్షించారు.

10+2 విద్యా విధానంపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

ఇంటర్మీడియట్ కళాశాలలకు 9, 10 తరగతుల అనుమతుల ఆలోచనను విరమించుకోవాలి


ట్రాస్మా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాపోలు విష్ణువర్ధన్ రావు



మంచిర్యాల, నేటిధాత్రి:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న 10+2 విద్యా విధానాన్ని స్వాగతిస్తున్నామని ట్రాస్మా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాపోలు విష్ణువర్ధన్ రావు తెలిపారు.బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్ విద్యను పాఠశాల విద్యలో విలీనం చేయాలనే ప్రభుత్వ ఆలోచన అభినందనీయమని, ఈ విధానం సమర్థవంతంగా అమలైతే విద్యార్థుల చదువులో కొనసాగింపు పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు.పదో తరగతి పూర్తయిన అనంతరం సామాజిక, ఆర్థిక పరిస్థితుల కారణంగా సుమారు 40 శాతం మంది విద్యార్థులు తదుపరి విద్యకు దూరమవుతున్నారనే ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో 10+2 విద్యా విధానం మంచి మార్పునకు దోహదపడుతుందని పేర్కొన్నారు. అయితే ఈ విధానం అమలులో భాగంగా ఇంటర్మీడియట్ కళాశాలలకు 9, 10 తరగతులు నిర్వహించేందుకు అనుమతులు కల్పించాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు.ప్రస్తుతం తక్కువ ఫీజులతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న వేలాది బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలల మనుగడను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్ కళాశాలలకు 9, 10 తరగతుల నిర్వహణకు అనుమతిస్తే చిన్న, మధ్యతరహా ప్రైవేట్ పాఠశాలలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థుల సంఖ్య తగ్గడంతో పాటు ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది ఉపాధి కూడా దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.పదో తరగతి వరకు గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలకు 11, 12 తరగతులు నిర్వహించుకునే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తద్వారా ఇప్పటికే విద్యారంగంలో సేవలందిస్తున్న పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల విద్యాభ్యాస కొనసాగింపునకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. 10+2 విద్యా విధానం అమలు, పాఠశాలల ఉన్నతీకరణ, అనుబంధ గుర్తింపులు, విద్యార్థుల ప్రవేశాలు, పాఠ్యప్రణాళిక, పరీక్షల విధానం తదితర అంశాలపై ప్రభుత్వం వెంటనే స్పష్టమైన మార్గదర్శకాలతో కూడిన ప్రభుత్వ ఉత్తర్వులు (జీఓ) జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విధానానికి సంబంధించి తుది నిర్ణయాలు తీసుకునే ముందు ట్రాస్మా వంటి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, వారి అభిప్రాయాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డాక్టర్ రాపోలు విష్ణువర్ధన్ రావు కోరారు.

కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా నవీన్



నడికూడ, నేటిధాత్రి: పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు పర్నెం మల్లారెడ్డి ప్రకటించిన మండల కమిటీలో నడికూడ మండల కేంద్రానికి చెందిన తాళ్ల నవీన్ కు ఉపాధ్యక్ష పదవి వచ్చింది అనంతరం నవీన్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,మండల అధ్యక్షుడు పర్నెం మల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని,కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమాతో ఆర్థిక భరోసా

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



మంచిర్యాల, నేటిధాత్రి: రాష్ట్రంలోని ప్రతి అర్హత కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురి కాకుండా 5 లక్షల రూపాయల జీవిత బీమా రక్షణ కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పథకం క్రింద ప్రతి కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన సంపాదించే ఒక వ్యక్తిని బీమా పరిధిలోకి తీసుకోవాలని, కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదిస్తున్నట్లయితే ఎవరిని బీమా పరిధిలోకి తీసుకోవాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకునే అవకాశం కల్పించాలని తెలిపారు. కుల, మత, ఆదాయ భేదాలు లేకుండా అర్హులైన కుటుంబాలకు పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరించనున్నందున లబ్ధిదారులపై



ఎలాంటి ఆర్థిక భారం ఉండదని తెలిపారు. నమోదు ప్రక్రియలో భాగంగా గ్రామాలు, పట్టణాలు, వార్డుల వారీగా ప్రత్యేక సహాయక నమోదు శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డుల వివరాల ఆధారంగా కుటుంబాలను గుర్తించడంతో పాటు, రేషన్ కార్డులలో పేర్లు లేని వారు, రేషన్ కార్డులు లేని కుటుంబాలకు కూడా ప్రత్యేక దరఖాస్తు విధానం ద్వారా నమోదు అవకాశం కల్పించాలని సూచించారు. బీమా పొందే వ్యక్తి వివరాలు, ఆధార్ ఆధారిత పుట్టిన తేదీ, కుటుంబ సభ్యులు, నామినీల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని, ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసుకునే అవకాశం ఉన్నందున వారికి అందే వాటాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తుల నమోదు, అవసరమైన సేవలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో పథకం అమలుకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ను నోడల్ అధికారిగా నియమించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పట్టణ ప్రాంతాలలో మున్సిపాలిటీల ఆధ్వర్యంలో నమోదు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని వివరించారు. పథకం విజయవంతంగా అమలు చేసేందుకు ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తామని, మండల స్థాయి అధికారులు, వార్డు అధికారులకు ప్రభుత్వం నిర్దేశించిన ఎస్ఓపిపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపాలిటీలకు ప్రత్యేక లాగిన్ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రతి నమోదు శిబిరంలో ఇంటర్నెట్ కనెక్షన్, ప్రింటర్, స్కానర్ వంటి అవసరమైన సాంకేతిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 2 గ్రామాలు మినహా మిగిలిన అన్ని గ్రామాలలో శిబిరాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 2 గ్రామాలలో ముందుగా నింపిన దరఖాస్తు ఫారాలను శిబిరాలలో అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల సమన్వయంతో ప్రతి అర్హత కుటుంబానికి పథకంపై అవగాహన కల్పించి, ఎవరూ మిగిలిపోకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



మంచిర్యాల, నేటిధాత్రి: వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాల పెంపునకు దోహదపడేలా చేపట్టిన రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పరిధిలో, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్మిస్తున్న రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణ పనులు, మండలంలోని సర్వాయిపేట గ్రామ పంచాయతీలో వి బి జి రామ్ జి పథకం క్రింద చేపడుతున్న పనుల పురోగతిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నీటి పొదుపు, వర్షపు నీటి సంరక్షణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, వర్షపు నీటిని సమర్థవంతంగా సంరక్షించే విధంగా నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మండలంలో వి బి జి రామ్ జి పథకంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను సమర్థవంతంగా చేపట్టి నిర్ణిత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్, మేట్లు, సర్పంచ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ మద్దతు ప్రజలకా- ప్రభుత్వ అధికారులకా

ఉపాధి కూలీల కన్నీళ్లు - సిగ్నల్ లేదనడం సిగ్గుచేటు

డివిజన్ దళిత సేన అధ్యక్షుడు ఊట్ల శ్రీను



ముత్తారం, నేటిధాత్రి: ఉపాధి హామీ కూలీలకు సరి అయిన పని కల్పించక పోగా, ఆన్లైన్ పనిచేయడం లేదనే సాకు చూపి మాస్టారు నమోదు కాక, తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్న పోతారం ఉపాధి కూలీలకు ధైర్యంగా ఉండాల్సిన గ్రామ ప్రథమ పౌరుడు ప్రభుత్వ అధికారులకే మద్దతు పలకడం విడ్డూరంగా ఉందని మంథని డివిజన్ దళిత సేన అధ్యక్షుడు ఊట్ల శ్రీను తెలిపారు. బుధవారం రోజున మండలంలోని పోతారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాలకు భిన్నంగా పోతారం గ్రామంలో ఉపాధి హామీ కూలీల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. గ్రామంలో రెండు రోజుల క్రితం నిర్వహించిన ఉపాధి హామీ పనులలో దాదాపు 70 మంది కూలీలు హాజరు కాగా, సిగ్నల్ రాలేదని మాస్టార్లు నమోదు కాకపోవడంతో నిరాశతో ఇంటికి వెళ్లారనేది ముమ్మాటికీ వాస్తవం.దీన్ని వాస్తవం కాదని కార్యదర్శి,గ్రామ సర్పంచ్ చెప్పడం పచ్చి అబద్ధం అని అన్నారు.70 మంది కూలీలు ఇంటికి వెనుతిరిగి వెళ్లలేదని ఏ గుళ్లోకి వచ్చి ప్రమాణం చేస్తారో చెప్పాలని,అదే 70 మంది పని ప్రదేశం నుండి ఇంటికి వచ్చారనే విషయం వాస్తవమని తాను వారు చెప్పిన గుళ్లోనే ప్రమాణం చేస్తానని ఊట్ల శ్రీను సవాల్ విసిరారు. ప్రస్తుత 5జీ యుగంలో సిగ్నల్ లేదు అని చెప్పడం సిగ్గుచేటని,నిజంగా సిగ్నల్ లేకపోతే ఏ సిమ్ముకు సిగ్నల్ లేదో చెప్పాలని నిలదీశారు.ఒక మేట్ ఫోన్‌లోనే సమస్య ఉంటే మిగిలిన వారి ఫోన్లలో ఎందుకు చేయలేదని,ఒక టవర్ కింద సిగ్నల్ లేకపోతే అందరికీ ఉండాలి కదా,ఒక్కరికే ఎలా ఉంటుందని ప్రశ్నించారు.గతంలో కూడా ఇలాగే సిగ్నల్ లేదని, తర్వాత మళ్లీ మీకు కలుపుతా" అని నమ్మబలికి,డబ్బులు పడకుండా వదిలేసిన రోజులు ఉన్నాయని,ఆరోజు కూలీలు నష్టపోయారని,ఆ డబ్బులు పడకుండా ఉన్న స్టేట్‌మెంట్లు తన దగ్గరే ఉన్నాయని ఊట్ల శ్రీను తెలిపారు.ఇది మొదటిసారి కాదు,అలవాటుగా మారిందని విమర్శించారు.గతంలో ఇదే మేట్లతో ఇబ్బందులు పడుతున్నామని ఎంపీడీఓ ఆఫీసు ముందు ధర్నా చేసిన విషయం వాస్తవం కదా అని ప్రశ్నించారు. అవగాహన లేని మేట్ల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతుంటే,ఆ ఇబ్బందుల ఫోటోలు తీసి పెట్టడం తప్పా?కూలీల బాధను చూపించడం నేరమా?అని ప్రశ్నించారు.మండలంలో అన్ని గ్రామాల్లో 100 రోజుల పని నడుస్తుంటే,పోతారంలోనే ఎందుకు నడవడం లేదని,ఎంపీడీఓ కి,కలెక్టర్ కి అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పక్క ఊరు మైదంబండలో వంద రోజుల పనిలో 400 మందికి పని కల్పిస్తుంటే,మన పోతారంలో మాత్రం వాడల వారిగా పని పెట్టడం ఏమిటని,పోతారం ప్రజలు చేసుకున్న తప్పేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు.తేదీ 16/11/2026 సోమవారం రోజున 70 మంది ఉపాధి హామీ పని చేయకుండా ఇంటికి తిరిగి వచ్చారని అధికారులకు తెలియజేస్తే,మళ్లీ 17/11/2026 మంగళవారం నాడు 156 మంది 100 రోజుల పని చేశారని తెలిపారు.మాస్టర్ రోల్ ప్రకారం సోమవారం నాడు 102 మంది పని చేసినట్టు మాస్టర్లు చెబుతున్నారని,మంగళవారం నాడు 156 మంది పని చేసినట్టు మాస్టర్ రోల్ చెబుతుందని, మరి సోమవారం ఇంటికి వెళ్లిన 70 మంది ఏమైనట్టు?లెక్కలు ఎవరి కోసం మారుస్తున్నారని ప్రశ్నించారు.ముత్తారం మండలంలో గ్రామాలు అభివృద్ధిలో దూసుకుపోతుంటే,పోతారం గ్రామంలో ఇప్పటివరకు తట్టెడు మట్టి కూడా పోయలేదని,దీనికి సమాధానం చెప్పాలని ఊట్ల శ్రీను డిమాండ్ చేశారు.

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి అయ్యప్ప దీవెనలతో అన్ని రంగాలలో అభివృద్ధి పొందాలి.



నడిగూడెం, నేటిధాత్రి: కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుధీర్ మంచి పంటలు ఉండాలని నిరుద్యగులకు ఉద్యోగాలు రావాలని కార్మికుల కర్షకులకు వ్యాపారస్తులకు వారు చేసే పనులు లాభం జరిగి మేలు జరగాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ ఆకాంక్షించారు బుధవారం నల్గొండ మండల కేంద్రంలో శిరిడి సాయిబాబా మందిరంలో గ్రామానికి చెందిన అయ్యప్ప మాల ధరించిన స్వాముల కు ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వాములకు చైర్మన్ తిరుపతమ్మ సుధీర్ ఆధ్వర్యంలో అన్నదాన నిర్వహించారు అనంతరం చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్ మాట్లాడుతూ 41 రోజులు ఎంతో భక్తిశ్రద్ధలతో అయ్యప్పను పూజించి ఈరోజు ఇరుముడి కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరుతున్న అయ్యప్ప స్వాములు క్షేమంగా వెళ్లి దేవదర్శనాలు జరుపుకోవాలని అయ్యప్ప దీవెనలు అందరిపై ఉండాలని అందరికీ మేలు జరిగి గ్రామం అభివృద్ధి పదం లో ముందుకు పోవాలని జరగాలని ప్రార్థించారు

ఓదెల మల్లన్న ఆలయంలో నిలువు దోపిడి.



ఓదెల(పెద్దపెల్లి జిల్లా), నేటిధాత్రి: ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తులు నిలువు దోపిడీకి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలయంలో భక్తులు మల్లికార్జున స్వామికి ముఖ మండప పట్నం వేయడానికి టికెట్ ధర 200 రూపాయలు ఉండగా పట్నం వేసిన చోట ఒగ్గు పూజారులు 500 రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. అలాగే బోనం టికెట్ 50 రూపాయలు బోనం చెల్లించే ఒగ్గు పూజారులు 100 నుండి 200 వసూలు చేస్తున్నారు.పెద్దపల్లి జిల్లాలోని అతి పెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయంలో ఇలా ఇలా జరగడం చాలా బాధాకరమని దూరపు గ్రామాల నుండి వచ్చే భక్తులు మేము రావడానికి అయిన చార్జీలు తక్కువ ఇక్కడ పట్నం వేస్తే చెల్లించే డబ్బులు ఎక్కువ అని వాపోతున్నారు. ఈ సమస్యని దృష్టిలో ఉంచుకొని ఆలయ ఈవో స్పందించి ఈ నిలువు దోపిడిని ఆపాలని కోరుతున్నారు.

పెన్షన్లు వివరాలు మున్సిపాలిటీ లో నోటీస్ బోర్డుపై పెట్టాలి

మున్సిపల్ కమిషనర్ కు వినతి బీ ఆర్ ఎస్ గంధం పర శీజ్యోతి

కొత్త పెన్షన్లు వివరాలు మున్సిపల్ కౌన్సిలర్ లకు ఇచ్చారు


అర్హత లేని వారి పెన్షన్లు తొలగించాలి



వనపర్తి, నేటిధాత్రి: వనపర్తి లో కొత్తగా మంజూరైన వితంతు, ఒంటరి మహిళ,లు వికలాంగుల పెన్షన్లు మంజూరైన లబ్ధిదారుల జాబితాను వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచకుండా,33 వార్డు లలో బహిరంగంగా ప్రజలకు తెలుపకుండా నిర్లక్ష్యం వహిస్తున్న మున్సిపల్ అధికారుల తగిన చర్యలు తీసుకోవాలని బీ ఆర్ ఎస్ జనరల్ సెక్రటరి గంధం పరం జ్యోతి మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు వనపర్తి పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ చేయూత పథకం ద్వారా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు మున్సిపల్ అధికారులు లబ్ధిదారుల జాబితాను వార్డు కౌన్సిలర్లకు మాత్రమే అందజేసినట్లు తెలుస్తోందని అన్నారు సామాన్య ప్రజలు పెన్షన్లు జాబితా దరఖాస్తు చేసుకున్న వారు మున్సిపల్ కార్యాలయంలో అడిగిన పట్టించుకోవడము లేదని ఆయన తెలిపారు అర్హులైన లబ్ధిదారుల వివరాలు ప్రజలకు తెలియకుండా ఉండటమే కాకుండా, అర్హత లేని వ్యక్తులకు పెన్షన్లు మంజూరయ్యాయా లేదా అర్హులైన వారికి పెన్షన్లు అందుతున్నాయా లేదా అనే విషయాలను ప్రజలు పరిశీలించే అవకాశం ఉంటుందని ఆయన మున్సిపల్ కమిషనర్ ను కోరారు మున్సిపల్ అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, జవాబుదారీతనం మరియు ప్రజలకు సమాచార ఇచ్చే బాధ్యత ఉందని అన్నారు. ప్రజలకు లబ్ధిదారుల జాబితాను నిబంధనల ప్రకారం పరిశీలించే అవకాశం కల్పించి, తగిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా అర్హత లేని వారు పెన్షన్లు పొందిన వారి వివరాలు సేకరించి అధికారులపై విచారణ చేసి తొలగించాలని ఆయన కోరారు అర్హతలు ఉన్న కొంతమంది కి పెన్షన్లు రాకుండా పెండింగులో పెట్టారని అన్నారు వారికి వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు పెన్షన్లు దరఖాస్తులు చేసుకొని వారు చాలా మంది ఉన్నారని ప్రభుత్వం దరఖాస్తు లు చేసుకోను టకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు

వనపర్తి లో ప్రజలకు సేలం బెల్లం కొరత

సారకు ఉపయోగించే బెల్లం ముద్దలు అమ్ముకాలు



వనపర్తి, నేటిధాత్రి: వనపర్తి జిల్లా కేంద్రంలో సేలం బెల్లం కొరత తీవ్రంగా ఉన్నది . గతంలో వర్తక సంగం అధ్యక్షులు నుమన్ సేలం బెల్లం తెప్పించి వ్యాపారులకు కిరాణాశీ వ్యాపారులకు పంపిణీ చేసేవారు సేలం బెల్లం చిరు వ్యాపారులకు రిటైల్ లు గా అమ్ముకోవాదనికి అవకాశం సులువుగా ఉంటుందని వ్యాపారులు అంటున్నారు కాటన్ లో కిలో ముద్దలు ఇప్పటికీ నా సాగరం కొందరు తీసుకపోయి నాటు సారా తయారు చేస్తున్నారని అంటున్నారు వెంటనే వనపర్తి జిల్లా ఎక్సైజ్ అధికారి స్పందించి సారా తయారు చేసే వారిపై సారా ప్రభుత్వం నిషేధించి శీ దని గతంలోఆబ్కారీ సి ఐ గా పనిచేసిన వెంకట్ రెడ్డి సేలం అమ్మకాలు జేరు పలాలని వర్తక సంఘము వారికి ఆదేశాలు ఇవ్వడంతో సేలం బెల్లం మాత్రమే వ్యాపారులకు విక్రయి శీచారు సారకు ఊ పయో గ పడే బెల్లం ముద్దలు అమ్మడానికి వీలు లేదని హుకుం జారీ చేశారు వనపర్తి లో సారకు ఉపయోగించే బెల్లం ముద్దలు అమ్ముతున్నా ఆబ్కారీ అధికారులు పట్టించుకో క పోవడం ప్రజలు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు

12వ వార్డులో అర్హులకు పెన్షన్ మంజూరు పత్రాల అందజేత



పరకాల, నేటిధాత్రి: పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డుకు చెందిన వితంతు మహిళలు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ పత్రాలను వార్డు కౌన్సిలర్ ఆకుల లావణ్య శ్రీధర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని, పేదలకు సంక్షేమ ఫలాలు చేరవేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. పెన్షన్లు వితంతు మహిళలు,ఒంటరి మహిళలు,దివ్యాంగులకు ఎంతో భరోసానిస్తాయని పేర్కొన్నారు.

బాలల భద్రత అందరి బాధ్యత



రామకృష్ణాపూర్, నేటిధాత్రి: చిన్నారుల హక్కులను పరిరక్షించి, వారికి సురక్షితమైన భవిష్యత్తును అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజా జాగృతి సమితి రాష్ట్ర అధ్యక్షులు, అడ్వకేట్ రాజలింగు మోతె అన్నారు. ప్రపంచ బాలల లైంగిక దోపిడీ, వేధింపులు, హింస నివారణ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలని, వేధింపులకు పాల్పడే వారిపై పోక్సో చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాలల రక్షణకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల, నేటిధాత్రి: జిల్లాలో వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు తో కలిసి పౌరనరళ రాలు, వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ సీజన్‌కు సంబంధించి 289 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందని, పి.సి.ఎస్.ఎ.పి. మార్గదర్శకాల ప్రకారం



కొనుగోలు కేంద్రాలలో పూర్తి చేయవలసిన 16 ప్రశ్నలకు సంబంధించి ఇప్పటి వరకు 175 కేంద్రాలలో నమోదు పూర్తయిందని, మిగిలిన కేంద్రాలలోనూ వెంటనే ప్రక్రియ పూర్తి చేసి కొనుగోళ్లకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సీజన్‌లో జిల్లాలో సుమారు 1 లక్ష 78 వేల 628 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరుగుతాయని అంచనా వేయగా, గోదాములతో సహా జిల్లాలో మొత్తం 1 లక్ష 74 వేల 550 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం అందుబాటులో ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన గన్నీ సంచులు, టార్పాలిన్లు, ప్యాడీ డ్రైయర్లు, ఆటోమేటెడ్ ప్యాడీ క్లీనర్లు, తేమ శాతం కొలిచే యంత్రాలు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, కాలిపర్స్, హస్క్ రిమూవర్లు తదితర అన్ని మౌలిక సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, ధాన్యం నిల్వలకు తగిన ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు. ధాన్యం మిల్లింగ్ కోసం జిల్లాలో 33 రైస్ మిల్లులను గుర్తించడం జరిగిందని, వీటిలో 14 బాయిల్డ్ రైస్ మిల్లులు, 19 రా రైస్ మిల్లులు ఉన్నాయని, వీటి మొత్తం మిల్లింగ్ సామర్థ్యం 1 లక్ష 46 వేల 750 మెట్రిక్ టన్నులుగా ఉందని తెలిపారు. ఇంకా బ్యాంకు గ్యారంటీలు సమర్పించని రైస్ మిల్లర్లు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రాబోయే యాసంగి సీజన్‌లో వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. బహిరంగ మార్కెట్‌లో సన్నబియ్యం ధరలను నియంత్రణలో ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, ఎల్‌డిఎం తిరుపతి, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రుగొండకు సొసైటీ మంజూరు.. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

నెక్కొండ, నేటిధాత్రి: తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేస్తున్న 240 సొసైటీల్లో నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామానికి సొసైటీ మంజూరు కావడానికి కృషి చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని గ్రామ సర్పంచ్ బక్కి కవిత, అశోక్ ఆధ్వర్యంలో నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి, రైతుల ప్రయోజనాలకు దోహదపడేలా సొసైటీ ఏర్పాటుకు చొరవ చూపిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు బక్కి నరేష్, కొండల్ రెడ్డి, ఎర్ర సుజాత, దాసరి స్వామి, గోక అనిల్, జనగాం వెంకటేశ్వర్లు, వంగ రాజు, తమ్మిశెట్టి సాంబయ్య, మామిండ్ల మల్లారెడ్డి, వార్డు సభ్యులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు అలీనా ఎంపిక



కేసముద్రం, నేటిధాత్రి: ఈనెల 21 నుండి 23 వరకు ఖమ్మం జిల్లాలోని హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ నందు జరగబోయే 70వ, ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి అండర్ 14 బాస్కెట్బాల్ టోర్నమెంట్ కు, పీఎం శ్రీ, జెడ్పిహెచ్ఎస్, కేసముద్రం స్టేషన్ పాఠశాల, ఎనిమిదవ తరగతి విద్యార్థి, మొహమ్మద్ అలీనా, ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగుల శ్రీనివాస్ మరియు ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కొమ్ము రాజేందర్లు తెలిపారు. సెప్టెంబర్ నెలలో మహబూబాద్ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని, గతంలో అలీనా ఎస్ జి ఎఫ్ అండర్ 14 ఇయర్స్, మరియు సీఎం కప్ టోర్నమెంట్లలో పాల్గొన్నదని తెలిపారు.ఎంపికైన క్రీడాకారిణి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

ములుగు మున్సిపాలిటీలో పెంచిన ఇంటి, వాణిజ్య పన్నులను వెంటనే తగ్గించాలి

సానికొమ్ము రమేష్ రెడ్డి



ములుగు, నేటిధాత్రి: ములుగు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల పెంచిన ఇంటి పన్నులు, వాణిజ్య వన్నులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల మాజీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ములుగు మున్సిపాలిటీ పరిధిలోని పార్టీ నాయకులు, కౌన్సిలర్లు కార్యకర్తలు, అభిమానులు, యువజన సభ్యులు, వ్యాపారవేత్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సానికొమ్ము రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు.ప్రజలపై అదనపు పన్నుల భారం పడకుండా, పెంచిన పన్నులను తగ్గించే వరకు ప్రజల పక్షాన తమ గొంతుక వినిపిస్తామని తెలిపారు.

ముదిగుంటలో సమగ్రభూ సర్వేపై అవగాహన సదస్సు

భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా రీ సర్వే -- ఆర్డీవో శ్రీనివాసరావు

రైతుల భూ హద్దుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాం -- తహసీల్దార్ వనజా రెడ్డి

జైపూర్, నేటిధాత్రి:



రైతుల భూ సమస్యలను పరిష్కరించి, భూముల సరిహద్దులపై స్పష్టత తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం సమగ్ర భూ పునఃసర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని ఆర్డీవో శ్రీనివాసరావు తెలిపారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ముదిగుంట గ్రామంలో బుధవారం తెలంగాణ సర్వే అండ్ బౌండరీస్ చట్టం--1923లోని సెక్షన్ 5, సెక్షన్ 6(1) ప్రకారం సమగ్ర భూ సర్వే నిర్వహణపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వనజరెడ్డి మాట్లాడుతూ.. ధరణి స్థానంలో భూభారతి వ్యవస్థను తీసుకొచ్చినప్పటికీ భూ రికార్డులు, సరిహద్దులు, సర్వే నంబర్లకు సంబంధించి రైతులు ఇంకా పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ప్రభుత్వం ఉచితంగా భూముల కొలతలు చేపట్టి, భూ హద్దుల విషయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. పక్కపక్కన ఉన్న భూముల యజమానుల మధ్య సరిహద్దుల విషయంలో తలెత్తే వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడమే ఈ సర్వే ప్రధాన ఉద్దేశమని వివరించారు.సర్వే ప్రక్రియలో భాగంగా ప్రతి రైతుకు అధికారికంగా నోటీసులు అందజేసి, వారి భూములకు సంబంధించిన సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకాలు, భూమికి సంబంధించిన ఇతర ఆధార పత్రాలను సిద్ధంగా ఉంచుకుని సర్వే అధికారులకు సహకరించాలని కోరారు. ఇప్పటికే జైపూర్ మండలంలోని కాచినపల్లిలో రీ సర్వే ప్రక్రియ పూర్తయిందని, మద్దులపల్లిలో సర్వే పనులు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. అక్కడ పనులు పూర్తయిన అనంతరం ముదిగుంటలో సర్వే ప్రారంభించి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.అనంతరం ఆర్డీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రతిష్టాత్మకంగా భూ పునఃసర్వే కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 120 సంవత్సరాల క్రితం నిజాం పాలన కాలంలో అప్పటి సాంకేతిక పరిజ్ఞానం, అందుబాటులో ఉన్న పద్ధతులతో భూ సర్వేలు నిర్వహించారని గుర్తుచేశారు. ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూములకు కచ్చితమైన గుర్తింపు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.వ్యక్తికి ఆధార్ కార్డు ఉన్నట్లుగానే భూమికి కూడా ప్రత్యేక గుర్తింపుగా భూభారతి ద్వారా భూధార్ నంబర్ కేటాయించే ఆలోచన ప్రభుత్వానికి ఉందని తెలిపారు. రీ సర్వేలో ముందుగా గ్రామం మొత్తం విస్తీర్ణం, గ్రామ సరిహద్దులు, భూముల హద్దులను గుర్తించి కొలతలు నిర్వహిస్తామని వివరించారు. గ్రామ సరిహద్దుల గుర్తింపు, హద్దుల ఏర్పాటు ప్రక్రియకు సుమారు నాలుగైదు రోజుల సమయం పట్టే అవకాశం ఉందన్నారు. గ్రామంలోని ప్రభుత్వ భూములను సైతం గుర్తించి వాటికి హద్దులు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. భవిష్యత్తులో రైతులకు భూ సంబంధిత సమస్యలు తలెత్తకుండా ఈ సర్వే దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల రవికుమార్, ఉప సర్పంచ్ పత్తి సంధ్యారాణి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పాడి పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరం

భూపాలపల్లి, నేటిధాత్రి:



తెలంగాణ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ సహకారంతో పాడి పశువుల ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరం భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని కాసింపల్లి నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 60 పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధులపై పరీక్షలు, చికిత్సలు నిర్వహించడంతో పాటు పశువుల ఆరోగ్య పరిరక్షణ, పాడి పశువుల సంరక్షణ, పునరుత్పత్తి ఆరోగ్యం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే పశువులకు వచ్చే నట్టల నివారణ కోసం రైతులకు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పశువైద్య సిబ్బంది రైతులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. పాడి పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రమం తప్పకుండా పశువులకు వైద్య పరీక్షలు చేయించాలని, నట్టల నివారణ మందులను వైద్యుల సూచనల మేరకు అందించాలని, పశువులకు సమతుల్యమైన పోషకాహారం అందించాలని వివరించారు.అదేవిధంగా లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయించండి -- ఆడ దూడను పొందండి అనే అంశంపై రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఆధునిక పశుసంవర్ధక పద్ధతులను అవలంబించడం ద్వారా పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని వివరించారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రైతుల సంక్షేమం, పాడి పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాడి పరిశ్రమ గ్రామీణ రైతులకు ఒక ముఖ్యమైన జీవనాధారమని, పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా జంగేడు పిఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్ 12వ వార్డు కౌన్సిలర్ బొంతల సతీష్ 13వ వార్డు కౌన్సిలర్ బడితల స్వామి మామిడి కుమార్, పోలవేణి అశోక్, చక్రపాణి, రమేష్, రాజేంద్ర చార్యులు, గ్రామ రైతులు, సూపర్వైజర్ గోపాల్, గోపాలమిత్ర ఐలు మల్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో క్రీడలో కాట్రపల్లి విద్యార్థి ద్వితీయ స్థానం

కేసముద్రం, నేటిధాత్రి:




70వ తైక్వాండో ఎస్ జి ఎఫ్ ఐ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్ 14 ఇయర్స్ విభాగంలో స్టేట్ లెవెల్ పోటీలో జడ్పిహెచ్ఎస్ కాట్రపల్లి కేసముద్రం మండలం, మహబూబాబాద్ జిల్లా నుండి నవంబర్ 14,15,16వ తారీకు రోజున గద్వాల జోగులాంబ జిల్లా బృందావన్ గార్డెన్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలో మా పాఠశాల విద్యార్థి అగు బో దాస్ గణేష్ ఏడవ తరగతి విద్యార్థి రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం కైవసం చేసుకున్నాడని ట్రైకాండో ఇన్స్ట్రక్టర్ సమత పాఠశాల ప్రధానోపాధ్యాయులైన దాసరి వీరభద్రయ్య కి కి తెలిపినారు,ఇట్టి కార్యక్రమానికి కే సముద్రం మండల విద్యాశాఖ అధికారి అయిన కాలేరు యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి వీరభద్రయ్య మరియు ఉపాధ్యాయ బృందం ఏ ఏ పి సి చైర్పర్సన్ అయినా గుడ్ల రమాదేవి గ్రామ సర్పంచ్ అయిన ఎదురబోయిన సూరయ్య , గడ్డం నాగార్జున శివాలయ కమిటీ చైర్మన్ గుగులోతు దస్రునాయక్ మా విద్యార్థిని అభినందిస్తూ సన్మానం చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులైనటువంటి దాసరి వీరభద్రయ్య మా పత్రికకు తెలిపారు

గొర్రెలు కాస్తున్న బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు

చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి

భూపాలపల్లి, నేటిధాత్రి:





ముత్తారం మండలంలోని సింగారం గ్రామంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే అవగాహన కార్యక్రమానికి వెళ్తున్న సందర్భంలో, మార్గమధ్యంలో రోడ్డు పక్కన ఒక బాలుడు గొర్రెలు కాస్తూ ఉండటాన్ని గమనించిన అధికారులు వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న జిల్లా సంక్షేమ శాఖ అధికారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారుల ఆదేశాల మేరకు చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి, పోలీస్ శాఖకు చెందిన హెడ్ కానిస్టేబుల్ నర్సయ్య, పారా లీగల్ వాలంటీర్లు రమాదేవి, అంజయ్య, కిరణ్లు కలిసి సంబంధిత ప్రాంతానికి వెళ్లి పరిసర ప్రాంతాల్లో గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో యామన్పల్లి గ్రామ శివారులో గొర్రెలు కాస్తున్న బాలుడిని గుర్తించి, బాలుడి వివరాలను సేకరించారు. బాలుడిని విచారించగా, తన తండ్రి ఆరోగ్యం బాగాలేకపోవడంతో తండ్రికి సహాయంగా గొర్రెలు కాస్తున్నానని, తాము మంచిర్యాల జిల్లా నుంచి వచ్చినట్లు తెలిపాడు.ఈ విషయాన్ని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సి దబ్ల్యూ సి అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించి, త్వరలోనే తిరిగి పాఠశాలలో చేర్పించి విద్యను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆదేశాల మేరకు బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి బాలుడు విద్యను అభ్యసించేలా చూడటం మనందరి బాధ్యత అని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి హెడ్ కానిస్టేబుల్ నర్సయ్య పారా లీగల్ వాలంటీర్ రమాదేవి అంజయ్య కిరణ్ రమేష్ డ్రైవర్.తదితరులు పాల్గొన్నారు

క్షయ నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత.



కోదాడ, నేటిధాత్రి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాపుగల్లు పరిధిలో గుడిబండ గ్రామంలో పల్లె ధవాఖాన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ఆవరణలో టీవీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండుల నాగయ్య మాట్లాడుతూ.. టీబీ ముక్త్ భారత్ అభయాన్ ప్రచారం అనేది భారత దేశాన్ని క్షయ రహిత దేశంగా మార్చే లక్ష్యం వేగవంతం చేయడానికి నిర్వహించే టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సామూహికంగా క్షయ నిర్ధారణ కొరకు స్ఫుటం పరీక్ష, ఎక్రే పరీక్ష ద్వారా పరీక్ష నిర్వహించి రోగులను త్వరితంగా గుర్తించడం సకాలంలో వారికి మందులు అందించడం జరుగుతుందన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీబీ ద్వారా సంభవించే మరణాలు తగ్గించడం, క్షయ సంరక్షణ కోసం చేసే ఖర్చును సున్నాకు తగ్గించటం ముఖ్య లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇర్ల జయసింహారెడ్డి, స్థానిక వైద్యాధికారి యశ్వంత్ కుమార్,సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ బందెల రాములు, హెల్త్ సూపర్వైజర్ బి.సిద్ధమ్మ , ఎస్ టి ఎల్ ఎస్ బషీర్, ఎం.ఎల్.హెచ్.పి షేక్ నాగూర్,ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ నాజియా, ఏఎస్ఎం ఇందిర, చంద్రకళ, పద్మ, రూపా రాణి,మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీ సాగర్ ను చెరబడుతుంటే ముఖ్యమంత్రిగా ఏం చేస్తున్నావ్



రేవంత్ రెడ్డిపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఫైర్

హైదరాబాద్, నేటిధాత్రి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాగార్జున సాగర్ ను చెరబట్టి గుట్టు చప్పుడు కాకుండా టన్నెల్ ప్రాజెక్టు నిర్మిస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏం చేస్తున్నావని రేవంత్ రెడ్డి పై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఫైర్ అయ్యారు. నాగార్జున సాగర్ నుంచి ఏపీ చేపట్టిన అక్రమ ప్రాజెక్టుపై ఎక్స్ (ట్విట్టర్) వేదికగా బుధవారం కవిత స్పందించారు. నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ నుంచి అక్రమంగా నీటిని తరలించేందుకు ఏపీ భారీ టన్నెల్ ప్రాజెక్టు చేపట్టినా తెలంగాణ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో చెప్పాలని నిలదీశారు. రేవంత్ రెడ్డి అనుమతితోనే ఏపీ ప్రభుత్వం ఈ టన్నెల్ ప్రాజెక్టును చేపట్టిందా అని ప్రశ్నించారు. ఏపీ ప్రభుత్వం ఇంత భారీ ఎత్తున ప్రాజెక్టు పనులు చేస్తున్నా తెలంగాణ ప్రభుత్వానికి కనీస సమాచారం లేదు అంటే నిఘా వ్యవస్థ ఏం చేస్తుందని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ అక్రమ ప్రాజెక్టుపై కనీస సమాచారం లేదంటే ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఒక్క క్షణం కూడా పదవిలో ఉండడానికి అర్హుడు కాదని స్పష్టం చేశారు. కేంద్రంపై ఒత్తిడి పెంచి ఏపీ చేపట్టిన అక్రమ ప్రాజెక్టు నిర్మాణ పనులను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.

మున్సిపల్ కమిషనర్కు

బీఆర్ఎస్ కౌన్సిలర్ల శుభాకాంక్షలు

పట్టణ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని వినతి

వర్ధన్నపేట, నేటిధాత్రి: వర్ధన్నపేట నూతన మున్సిపల్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన జి. అజయ్ను బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. పూలబొకే అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి, వీధి దీపాల నిర్వహణ, పారిశుధ్యం, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పాలకవర్గం, అధికారులు సమన్వయంతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు గుజ్జ వీర రాఘవరావు, సిలివేరు కుమారస్వామి యాదవ్, తిరుపతి సురేష్, బానోత్ జ్యోతి-నవీన్, తుమ్మల అరుణ-శ్రీధర్, సింగరబోయిన రమ-రాజశేఖర్ పాల్గొన్నారు.

చింతనెక్కొండ అభివృద్ధికి రూ.8.17 కోట్ల నిధులు!


రెండు రహదారుల నిర్మాణానికి భారీగా నిధుల మంజూరు

సీతక్క, ఎంపీ కావ్య, ఎమ్మెల్యే నాగరాజు చొరవతో ముందడుగు

కాంగ్రెస్ ప్రజాప్రభుత్వానికి గ్రామ ప్రజల కృతజ్ఞతలు

నెక్కొండ, నేటిధాత్రి: చింతనెక్కొండ గ్రామ అభివృద్ధికి రూ. 8.17 కోట్ల నిధులు మంజూరయ్యాయి. మంత్రి సీతక్క, వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చొరవతో నూతన రహదారుల నిర్మాణానికి నిధులు కేటాయించారు.రెండు రహదారులకు నిధులు అంబేద్కర్ సెంటర్ నుంచి గ్రామపంచాయతీ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 30 లక్షలు, సబ్స్టేషన్ నుంచి కాలువ వరకు రహదారి నిర్మాణానికి రూ. 7.87 కోట్లు మంజూరయ్యాయి. ఈ పనులతో గ్రామ ప్రజల రవాణా కష్టాలు తీరడంతో పాటు ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడనున్నాయి. ప్రజాప్రభుత్వానికి కృతజ్ఞతలు గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వానికి, మంత్రి సీతక్క, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రేపు ప్రారంభం కానున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పేద కుటుంబాలకు భరోసాగా నిలుస్తుందని పేర్కొన్నారు.

99 కిలోల 720 గ్రాములు



కొండగట్టు, నేటిధాత్రి: జగిత్యాల జిల్లా శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, కొండగట్టు నందు నిర్వహిస్తున్న శ్రీ స్వామివారి చందనోత్సవ ఉత్సవాలలో భాగంగా ఈరోజు స్వామివారి మూలవిరాట్కు అలంకరించిన చందనాన్ని శాస్త్రోక్తంగా తొలగించడం జరిగింది. అనంతరం తొలగించిన చందనాన్ని చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్, రీజినల్ జాయింట్ కమిషనర్ శ్రీ రామకృష్ణారావు ఆధ్వర్యంలో తూకం వేయగా 99 కిలోల 720 గ్రాములు వచ్చినది. అట్టి చందమును పంచనామా నిర్వహించి, తగిన భద్రతా చర్యలతో సీల్ వేసి భద్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి అంజనా రెడ్డి, ప్రధానార్చకులు, జితేంద్ర ప్రసాద్, చిరంజీవ స్వామి, మారుతీ ప్రసాద్, స్థానాచార్యులు కపిందర్ సహాయ కార్యనిర్వహణాధికారి, హరిహరనాథ్, పర్యవేక్షకులు సునీల్ కుమార్, పరిశీలకులు అశోక్, లక్ష్మా రెడ్డి, ఏఎస్ఐ రామయ్య ,సిబ్బంది పాల్గొన్నారు.

మాదిగ విద్యార్థుల నూతన మండల కమిటీ ఎన్నిక



విద్యార్థులే ఎమ్మా ర్పీఎస్ కు సైనికులుగా పనిచేయాలి

హనుమకొండ జిల్లా ఇన్చార్జి.ఏపూరి వెంక టేశ్వర్లు

శాయంపేట, నేటిధాత్రి: శాయంపేట మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు స్టూడెంట్ ఫెడరేషన్ నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు తుడుం వెంకటేష్ అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఎస్సీ వర్గీకరణ ఫలాలు ఉపయోగించుకొని విద్య ఉద్యోగ సాంఘిక సంక్షేమ రంగాలలో మాదిగలకు రిజర్వేషన్లు అందుకోవాలని మాదిగ విద్యార్థులకు చెప్ప డం జరిగింది. మహనీయు లు కలలు కన్న నూతన సమాజాన్ని నిర్మించడం ఎమ్మార్పీఎస్ లక్ష్యం. ఈ దేశంలో సాంఘిక అసమానతో అస్పృశ్యత ఆర్థిక అసమనత లేని లింగ వివక్షత లేని గొప్ప నూతన సమాజాన్ని నిర్మించాలని మందకృష్ణ నాయకత్వంలో యావత్ భారతదేశంలో పీడిత తాడిత కులాలకు ధైర్యం సంకల్పం

ఎంఎస్ఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక...మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మండల అధ్యక్షులు మారపల్లి వినీత్, అధికార ప్రతినిధి ముక్కెర నితిన్ సన్నీ, ప్రధాన కార్యదర్శి మామిడి రాకేష్,ప్రధాన కార్యదర్శి అరికిల్ల సాయి కృష్ణ , ఉపాధ్యక్షులు ధైర్యం పెళ్లి ప్రశాంత్, ఉపాధ్యక్షులు సంఘాల శశివిక్ సహాయ కార్యదర్శి తైలం పెళ్లి నాగరాజు ,ప్రచార కార్యదర్శి తుడుం పాల్సన్ కోశాధికారి దొమ్మటి మహేష్ సంయుక్త కార్యదర్శి పెండల రక్షిక్ ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మామిడి భాస్కర్,ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ మండల కో ఇన్చార్జి. బొచ్చు తిరుపతి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి బండారి సురేందరూ హనుమకొండ జిల్లా కో ఇన్చార్జి ముఖ్యరాముఖేష్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి. అరికిల దేవయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు.మామిడి భాస్కర్ మండల కో ఇన్చార్జి. మామిడి తిరుపతి ఎమ్మార్పీఎస్ శాయంపేట మండల అధ్యక్షులు. తుడుం వెంకటేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు. మారేపల్లి చిరంజీవి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు.నక్క మహేష్ మాదిగ పత్తిపాక గ్రామ శాఖ అధ్యక్షులు ఆకునూరి మహేష్, వసంతపూర్ మాజీ గ్రామ అధ్యక్షులు. మామిడి విజయ్, ఎంఆర్పి ఎస్ కొ కొప్పుల గ్రామ అధ్యక్షులు కత్తి రంజిత్ మున్నా కిరణ్ ,క్రాంతి ,వంశీ తదితరులు పాల్గొన్నారు

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.. యువత భవిష్యత్తును నిర్మించుకోవాలి

హుజూర్నగర్ , నేటిధాత్రి:

హుజూర్నగర్ సిఐ చరమందరాజు





సూర్యాపేట జిల్లా ఎస్పీ కే. నరసింహా ఐపీఎస్ ఆదేశాల మేరకు హుజూర్నగర్ పట్టణ సీఐ చరమందరాజు, ఎస్సై హనుమాన్ నాయక్ ఆధ్వర్యంలో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా పోలీస్ కళాబృందంచేత బుధవారం పట్టణంలో పలు ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ముందుగా పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో పోలీస్ కళాబృందం సభ్యులు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, సెల్ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రభావాలు, మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై ఆటపాటలు, కళారూపాల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా సీఐ చరమందరాజు మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ పోలీస్ కళాబృందంతో అన్ని సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తూ ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తున్నారు.యువత తమ అమూల్యమైన శక్తిని మాదక ద్రవ్యాలకు బానిసై వృథా చేసుకోవద్దని సూచించారు. యువత శక్తి దేశాభివృద్ధికి ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని, దానిని సాధించేందుకు కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ జీవితాలను సార్థకం చేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమాలలో హుజూర్ నగర్ పట్టణ ఎస్సై హనుమాన్ నాయక్, జూనియర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, ఎంపీడీవో సిబ్బంది మరియు మునిసిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, మహిళా కానిస్టేబుల్ లావణ్య,కానిస్టేబుల్ నాగ రమేష్, హోం గార్డ్ గుర్వయ్య, రవీందర్, కళాబృందం ఇంచార్జ్ యల్లన్న, సభ్యులు గోపయ్య, ఈశ్వర చారి, సత్యం, కృష్ణ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

కొడిమ్యాల మండలంలో నూతన సామాజిక భద్రతా పింఛన్ల 511 మంజూరు ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం

కొడిమ్యాల, నేటిధాత్రి:



ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చొప్పదండి ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం అన్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో కొడిమ్యాల మండలంలో ఎల్కే గార్డెన్ బుధవారం నిర్వహించిన నూతన సామాజిక భద్రతా పింఛన్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం, పాల్గొని నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో కొత్తగా పింఛన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులకు పింఛన్లు ఆర్థిక భరోసాగా నిలుస్తాయని పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత అందుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం నూతన సామాజిక భద్రతా పింఛన్ల కోసం అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి పింఛన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.కొడిమ్యాల ఎంపీడీవో ఈ. స్వరూప ఇంకా అర్హత ఉండి పింఛన్లు పొందని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి దరఖాస్తులను పరిశీలించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హులైన వారు తమ వివరాలు, అవసరమైన పత్రాలను సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. వచ్చిన దరఖాస్త



నరసింహులపల్లిలో పురాతన జైన విగ్రహాల తరలింపుపై వివాదం!

ప్రభుత్వ అనుమతులు లేకుండానే ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడంపై అనుమానాలు?

- ప్రైవేటు స్థల యజమాని నోట సర్పంచ్ పేరు..! పదే పదే పలకడంపై భిన్నాభిప్రాయాలు?
- సమగ్ర విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్
- బాధ్యతలలో అలసత్వం వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి



కరీంనగర్, నేటిధాత్రి:

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నరసింహులపల్లి గ్రామంలో గతంలో వెలుగులోకి వచ్చిన జైన మతస్థులకు చెందిన పురాతన మహావీర్ విగ్రహాల తరలింపు వ్యవహారం వివాదాస్పదంగా మారింది. గ్రామ పంచాయతీ ఆధీనంలో, పర్యవేక్షణలో ఉన్న ఈపురాతన విగ్రహాలను గత కొద్ది రోజుల క్రితం ప్రైవేటు వ్యక్తులకు అప్పగించినట్లు తెలుస్తోంది. అయితే ఇందుకు సంబంధించి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు, అధికారిక ఉత్తర్వులు, గ్రామ పంచాయతీ తీర్మానాలు ఉన్నాయనే అంశంపై స్పష్టత లేకపోవడం పలు సందేహాలకు తావిస్తోంది.

వివరాల్లోకి వెళితే జూన్ 13, 2020లో ఒక రైతు పొలంలో లభ్యమైన పురాతన విగ్రహాలు 24వ జైన తీర్థంకులు వర్ధమాన మహావీర్ మరియు అంతకు 3ఏళ్ల ముందు లభించిన మరో జైన తీర్థంకుల విగ్రహం పార్శ్వనాథుడుకు సంబంధించినదని అప్పటి పురావస్తు శాఖ ఏడి నాగరాజు తెలిపినట్లు సమాచారం. అప్పటి పర్యాటక పురావస్తు శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, అప్పటి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అప్పటి జిల్లా కలెక్టర్ శశాంక, జిల్లా ఎస్పీ కమలాసన్ రెడ్డి, పురావస్తు శాఖ ఏడితో కలిసి విగ్రహాలను సందర్శించి జైన మతస్థులకు చెందిన 24వ జైన తీర్థంకులు వర్ధమాన మహావీర్ మరియు మరో జైన తీర్థంకుల విగ్రహం పార్శ్వనాథుడని తెలిపారు. ఈప్రాంతంలో త్రవ్వకాలు చేపడితే మరిన్ని విగ్రహాలు బయటపడతాయని వారు తెలిపినట్లు సమాచారం. జిల్లా కలెక్టర్ శశాంక మరియు అధికారులు లభించిన పురాతన జైన విగ్రహాలను గ్రామ పంచాయతి ఆధ్వర్యంలో భద్రపరచాలని సూచించారని, పర్యాటక ప్రాంతంగా కోట్ల నరసింహులపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపినట్లు సమాచారం. అయితే అక్టోబర్,2026 వరకు పంచాయతీ ఆధీనంలో ఉన్న విగ్రహాలను నవంబర్,2026లో జైన సంఘానికి చెందిన ఉమా శంకర్ ప్రైవేటు వ్యక్తికి ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా గ్రామ సర్పంచ్ మరియు మరికొంతమంది కలిసి అప్పగించినట్లు సమాచారం. అయితే ఈప్రక్రియలో గ్రామ పంచాయతీ పాలకవర్గం అధికారిక తీర్మానం చేసినట్లు గానీ, సంబంధిత పురావస్తు శాఖ నుంచి అనుమతులు పొందినట్లు గానీ ఇప్పటివరకు ఎలాంటి పత్రాలు వెలుగులోకి రాలేదు. కొద్దిమంది సమక్షంలో తూతూమంత్రంగా జరిపిన బహిరంగ విచారణ ఆధారంగానే అప్పగింత జరిగినట్లు తెలుస్తున్నప్పటికీ, ఆవిచారణకు సంబంధించిన నివేదికలు, ఉత్తర్వులు కూడా అందుబాటులో ఉన్నాయా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

పురాతన విగ్రహాల విషయంలో చట్ట నిబంధనలు పాటించారా?

పురాతన విగ్రహాల పరిరక్షణ, సంరక్షణ, తరలింపు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు, నిబంధనలు రూపొందించాయి. ముఖ్యంగా తెలంగాణ తెలంగాణ పురాతన మరియు చారిత్రక కట్టడాలు, పురావస్తు ప్రదేశాలు మరియు అవశేషాల చట్టం, 1960 మరియు పురావస్తువులు మరియు కళా సంపద చట్టం, 1972 వంటి చట్టాల పరిధిలోకి ఈ విగ్రహాలు వస్తాయా? వాటి పురాతనత్వాన్ని సంబంధిత శాఖ అధికారులు నిర్ధారించారా? అనే అంశాలు పరిశీలించాల్సి ఉంటుంది. పురాతన జైన విగ్రహాలను ఒకరి ఆధీనంలో నుంచి మరొకరి ఆధీనంలోకి అప్పగించే సమయంలో సంబంధిత అధికారుల అనుమతులు, యాజమాన్య హక్కులు, సంరక్షణ బాధ్యతలు, చట్టబద్ధమైన విధివిధానాలను పరిశీలించాల్సిన అవసరం ఉంటుంది. కేవలం బహిరంగ విచారణ నిర్వహించినంత మాత్రాన పురాతన విగ్రహాల అప్పగింతకు అవసరమైన చట్టపరమైన అనుమతులు లభించినట్లు భావించలేమని చట్టపరమైన అంశాలను పరిశీలిస్తున్నవారు అభిప్రాయపడుతున్నారు.

జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి

నరసింహులపల్లిలో వెలుగుచూసిన పురాతన మహావీర్ విగ్రహాల అప్పగింత వ్యవహారంపై జిల్లా కలెక్టర్, జిల్లా పురావస్తు శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. విగ్రహాలు ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉన్నాయి? వాటిని అప్పగించేందుకు ఏఅధికారి అనుమతి ఇచ్చారు? పంచాయతీ వద్ద ఏవైనా రికార్డులు ఉన్నాయా? పురావస్తు శాఖ పరిశీలన జరిగిందా? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఒకవేళ పురాతన జైన విగ్రహాల అప్పగింత ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, పురాతన జైన వారసత్వ సంపదకు ఎలాంటి నష్టం కలగకుండా తగిన సంరక్షణ చర్యలు అధికారికంగా చట్టబద్ధమైన పద్ధతిలో చేపట్టాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శి అలసత్వం

గ్రామ పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా రెండు ఇంటి నంబర్ల కోసం దరఖాస్తు చేసుకున్నాడని ప్రస్తుతం కన్ఫ్యూక్షన్లో ఉన్నావని తెలిపారు. కానీ మోఖాపై మీద మాత్రం ముప్పై గుంటలకు పైగా ఎకరూప స్థలంలో ప్రహరీ గోడ నిర్మాణంతో కూడిన స్థలంలో రెండుకు పైగా నిర్మాణాలు ఉన్నప్పటికీ పంచాయతీ కార్యదర్శి అటువైపు కన్నెత్తి చూడకపోవడం మరియు నోటీసులు జారీ చేయకపోవడం చూస్తుంటే ప్రతినిత్యం గ్రామాన్ని సందర్శిస్తున్నాడా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పంచాయతీరాజ్ నిబంధనల ప్రకారం మూడు వందల చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంతో నిర్మాణం కలిగితే అట్టి నిర్మాణం గ్రామపంచాయతీ పరిధిదాటి డీటీసీపీ పరిధిలోకి వెళుతుంది కానీ పంచాయతీ కార్యదర్శి అక్కడ పర్మిషన్ లకు మించి ఎక్కువ నిర్మాణాలు జరుగుతున్న చూసి చూడనట్టు వారికి సహకరిస్తున్నట్టు స్పష్టమవుతున్నది. కావున ఈవిషయంపై ఉన్నతాధికారులు ఏవిధంగా చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

సర్పంచుల పట్ల వర్ధన్నపేట ఎంపీడీఓ నిర్లక్ష్య వైఖరి

చేయుత పెన్షన్లు పంపిణీలో సర్పంచుల విస్మరణ ,ఎంపీడీవో ఏకపక్ష నిర్ణయంతో రహస్యంగా లబ్ధిదారుల జాబితా



గ్రామీణాభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని సర్పంచుల సంఘం డిమాండ్

వర్ధన్నపేట, నేటిధాత్రి:

గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న సర్పంచుల పట్ల వర్ధన్నపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై వర్ధన్నపేట సర్పంచుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజాప్రతినిధుల సమస్యలను పట్టించుకోకపోవడం వల్ల గ్రామీణాభివృద్ధి పూర్తిగా కుంటుపడుతోందని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. చేయుత పెన్షన్ల పంపిణీలో సర్పంచుల విస్మరణ – ఎంపీడీవో వైఖరిపై సర్పంచుల ఫోరం ఆగ్రహం.

ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామ ప్రథమ పౌరులుగా ఎన్నికైన సర్పంచులకు కనీస సమాచారం ఇవ్వకుండా, వర్ధన్నపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి (వీఆర్ఓ) ఏకపక్షంగా చేయుత పెన్షన్ల పంపిణీ చేపట్టడం అత్యంత బాధాకరమని వర్ధన్నపేట సర్పంచుల ఫోరం తీవ్రంగా ఖండిస్తోంది.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు చేరవేయడంలో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకం. అయితే, పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి ఎంపీడీవో కార్యాలయం నుండి సర్పంచులకు ఎలాంటి ముందస్తు సమాచారం గానీ, ఆహ్వానం గానీ అందలేదు. ప్రజాప్రతినిధులను విస్మరిస్తూ అధికారులు వ్యవహరిస్తున్న తీరు ప్రోటోకాల్ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని అన్నారు

అధికారుల ఈ నిర్లక్ష్య వైఖరి వల్ల అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు సరైన న్యాయం జరగకుండా పోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వ పథకాల అమలులో సర్పంచులందరినీ భాగస్వాములను చేయాలని, ప్రోటోకాల్ పాటించాలని డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అభివృద్ధి కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కార్పొరేషన్ రుణాల విషయంలో కూడా ఎంపీడీవో ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం సరైనది కాదని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ సర్పంచులకు కనీస మర్యాద ఇవ్వకుండా కుల అహంకారం చూపెడుతూ దళితుల పట్ల చిన్నచూపు చూస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇల్లంద సర్పంచ్ సాంబయ్య కత్రాల సర్పంచ్ రమ్య నల్లబెల్లి సర్పంచ్ జక్కి అనిత ఉప్పరపల్లి సర్పంచ్ చిన్న పెళ్లి రాజు లేబర్తి సర్పంచ్ శారద రామవరం సర్పంచ్ మీనా రంజాన్ తండ సర్పంచ్ వెంకన్న దివిటి పెళ్లి సర్పంచ్ అహల్య దేవి పాల్గొన్నారు

చిట్టి ప్రాణం.. పెద్ద భవిష్యత్తు!



అకాల శిశువుల సంరక్షణపై అవగాహనకు మెడికవర్‌లో ప్రపంచ అకాల జనన దినోత్సవ వేడుకలు

బెంగళూరు, నేటిధాత్రి:

నెలలు నిండకుండానే జన్మించిన శిశువులకు ఆధునిక వైద్య సంరక్షణ, నిరంతర పర్యవేక్షణ అందిస్తే ఆరోగ్యకరమైన భవిష్యత్తు సాధ్యమని వైద్య నిపుణులు పేర్కొన్నారు. అకాల జననాలపై అవగాహన, నవజాత శిశువుల సంరక్షణ ప్రాధాన్యతను చాటుతూ బెంగళూరు వైట్‌ఫీల్డ్ రోడ్‌లోని మెడికవర్ మహిళా, శిశు ఆసుపత్రిలో ప్రపంచ అకాల జనన దినోత్సవాన్ని నిర్వహించారు. ఎన్ఐసియు నుంచి డిశ్చార్జ్ అయి ఇళ్లకు చేరిన చిన్నారులు, వారి కుటుంబాలు, వైద్య సంరక్షణ బృందం ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

ఈ ఏడాది ప్రపంచ అకాల జనన దినోత్సవ ఇతివృత్తం 'నవజాత శిశువులు.. గొప్ప సామర్థ్యం.. వారి భవిష్యత్తు కోసం తదుపరి సంరక్షణలో పెట్టుబడి' అనే సందేశంతో కొనసాగింది. అకాలంగా జన్మించిన శిశువుల ప్రాణాలను కాపాడటంతోపాటు, వారు ఎదిగే క్రమంలో ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమం గుర్తుచేసింది.

అకాల జననాల్లో భారత్ ముందంజ.. ఆందోళనకర పరిస్థితి

ప్రపంచవ్యాప్తంగా అకాల జననాల భారంలో భారత్ గణనీయమైన వాటా కలిగి ఉంది. 2020 గణాంకాల ప్రకారం దేశంలో సుమారు 30.2 లక్షల మంది శిశువులు నెలలు నిండకుండానే జన్మించారు. ప్రపంచ అకాల జననాల్లో ఇది 23 శాతానికి పైగా ఉండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. నవజాత శిశు మరణాల్లో అకాల జననం, తక్కువ జనన బరువు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి.

నవజాత శిశు మరణాల రేటు దేశంలో వెయ్యి జననాలకు 18గా ఉండగా, కేరళలో 6కు తగ్గడం, కొన్ని రాష్ట్రాల్లో 26 వరకు నమోదవడం ప్రాంతాల మధ్య వైద్య సంరక్షణ, ఆరోగ్య సదుపాయాల్లో ఉన్న వ్యత్యాసాలను స్పష్టం చేస్తోంది.



- నెలలు నిండక పుట్టినా.. భవిష్యత్తు నిండుగా ఉండాలి!
- ఎన్ఐసియు నుంచి ఇంటికి చేరిన చిన్నారులు, తల్లిదండ్రులతో వేడుకలు.. తదుపరి సంరక్షణ, క్రమబద్ధమైన పర్యవేక్షణే కీలకమని వైద్యుల సూచన

ఎన్ఐసియు చికిత్సతో పెరుగుతున్న మనుగడ

ఆధునిక వైద్య సదుపాయాలు, ప్రత్యేకంగా లెవెల్-3 నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ల (ఎన్ఐసియు) అందుబాటుతో అకాల శిశువుల మనుగడ గణనీయంగా మెరుగుపడింది. 28 వారాల తర్వాత జన్మించిన అనేక మంది శిశువులు ప్రత్యేక వైద్య సంరక్షణతో కోలుకుంటుండగా, 400 నుంచి 500 గ్రాముల అత్యల్prబరువుతో పుట్టిన చిన్నారులు సైతం చికిత్స అనంతరం ఆరోగ్యంగా ఇళ్లకు చేరుతున్నారని వైద్యులు తెలిపారు. అయితే ప్రాణాలతో బయటపడటం తొలి దశ మాత్రమేనని, ఆ తర్వాత కూడా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు అవసరమని స్పష్టం చేశారు. అకాల శిశువుల్లో కంటి చూపు సమస్యలు, వినికిడి లోపాలు, ఎదుగుదలలో వెనుకబాటు, నాడీ వ్యవస్థ అభివృద్ధికి సంబంధించిన సమస్యలను ముందుగానే గుర్తించేందుకు నిరంతర పర్యవేక్షణ కీలకమన్నారు.

ముందస్తు జాగ్రత్తలతో అకాల జననాల ముప్పు తగ్గింపు

గర్భధారణ ప్రారంభ దశలోనే వైద్య నమోదు, క్రమం తప్పని పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక సమస్యలను నివారించవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. రక్తహీనత, అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలను నియంత్రణలో ఉంచడం, అకాల ప్రసవ ప్రమాదం ఉన్న గర్భిణులకు అవసరమైన సమయంలో స్టెరాయిడ్లు అందించడం ద్వారా శిశువు ఊపిరితిత్తుల ఎదుగుదలకు తోడ్పడవచ్చన్నారు.

32 వారాలకు ముందే ప్రసవం జరిగే అవకాశముంటే శిశువు మెదడు రక్షణకు మెగ్నీషియం సల్ఫేట్ చికిత్స, ముందస్తుగా ఉమ్మనీరు పోయిన సందర్భాల్లో తగిన యాంటీబయాటిక్స్ వినియోగం వంటి వైద్య చర్యలు కీలకమని వివరించారు. అకాల ప్రసవ ప్రమాదం ఉన్న తల్లులను అవసరమైన అత్యాధునిక ఎన్ఐసియు సదుపాయాలున్న ఆసుపత్రులకు ముందుగానే తరలించి ప్రసవం చేయడం ద్వారా శిశువుకు మెరుగైన చికిత్స అందించవచ్చన్నారు.

ఇంటికి వెళ్లిన తర్వాతా వైద్య పర్యవేక్షణ తప్పనిసరి

"ప్రతి అకాల శిశువుకు ఆరోగ్యంగా ఎదిగే అవకాశం కల్పించాలి. ప్రసవానికి ముందు అందించే సకాలపు వైద్య సంరక్షణ, ఎన్ఐసియులో నైపుణ్యంతో కూడిన చికిత్స, ఆసుపత్రి నుంచి ఇంటికి వెళ్లిన తర్వాత క్రమబద్ధమైన ఫాలో-అప్.. ఈ మూడు అంశాలే చిన్నారుల భవిష్యత్తును నిర్ణయిస్తాయి" అని మెడికవర్ మహిళా, శిశు ఆసుపత్రి కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ శివశంకర్ దిగ్గికర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ప్రాంతీయ డైరెక్టర్ సిద్ధారెడ్డి, సెంటర్ హెడ్ శ్రీవల్లి, డాక్టర్ తేజీ దావనే, డాక్టర్ ప్రవీణ్ వెంకటగి, డాక్టర్ లతీష్, డాక్టర్ వరుణ్ తదితర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. అకాల శిశువుల ఆరోగ్య పరిరక్షణలో కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తూ, వైద్య సంరక్షణతో చిన్నారుల భవిష్యత్తును భద్రపరచాలనే సందేశాన్ని ఈ వేడుక అందించింది.

రోబోటిక్ సర్జరీకి అంతర్జాతీయ మార్గదర్శనం!

బెంగళూరు మెడికవర్‌లో అమెరికన్ హెర్నియా సర్జన్ డాక్టర్ చాడ్ కాపర్ సందర్శన

సాధారణ హెర్నియా చికిత్సల్లోనూ రోబోటిక్ టెక్నాలజీ వినియోగంపై నిపుణుల చర్చ.. వైద్య బృందాలతో విజ్ఞాన వినిమయం

బెంగళూరు, నేటిధాత్రి:

అత్యాధునిక రోబోటిక్ సర్జరీని సాధారణ శస్త్రచికిత్సల్లోనూ అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా అంతర్జాతీయ వైద్య నిపుణుల మార్గదర్శకత్వంలో బెంగళూరులో కీలక వైద్య విజ్ఞాన వినిమయం జరిగింది. అమెరికాకు చెందిన ప్రముఖ హెర్నియా సర్జన్, జార్జియాలోని నార్త్ ఈస్ట్ జార్జియా హెల్త్ సిస్టమ్ హెర్నియా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్ డాక్టర్ చాడ్ కాపర్ బెంగళూరులోని మెడికవర్ ఆసుపత్రులను సందర్శించారు. రోబోటిక్ ఇంగ్వినల్ హెర్నియా శస్త్రచికిత్సపై నిర్వహించిన పర్యవేక్షిత సెషన్‌లో పాల్గొని, రోబోటిక్ సాంకేతికత వినియోగంపై వైద్య బృందానికి కీలక సూచనలు చేశారు.

రోబోటిక్ సర్జరీని కేవలం సంక్లిష్ట శస్త్రచికిత్సలకే పరిమితం చేయకుండా, సరైన రోగులకు సాధారణ హెర్నియా చికిత్సల్లోనూ, ఎంపిక చేసిన అత్యవసర శస్త్రచికిత్సల్లోనూ వినియోగించాల్సిన అవసరాన్ని డాక్టర్ చాడ్ కాపర్ వివరించారు. రోగి పరిస్థితి, శస్త్రచికిత్స అవసరాలు, వైద్యుల అనుభవం ఆధారంగా రోబోటిక్ విధానాన్ని ఎంచుకోవాలని సూచించారు.

మెడికవర్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ పృథ్వీరాజ్ సేతుమాధవ్‌తో కలిసి నిర్వహించిన శస్త్రచికిత్స సమావేశంలో హెర్నియా చికిత్సకు సంబంధించిన ఆధునిక విధానాలు, రోగుల ఎంపిక, శస్త్రచికిత్సకు ముందస్తు ప్రణాళిక, రోబోటిక్ పరికరాల వినియోగంపై విస్తృతంగా చర్చించారు. అంతర్జాతీయ అనుభవాన్ని స్థానిక వైద్య బృందాలకు అందించడంతోపాటు, ఆచరణాత్మక శస్త్రచికిత్స నైపుణ్యాలను పెంపొందించడంపై దృష్టి సారించారు.

సర్జన్ల సామర్థ్యానికి కొత్త బలం

రోబోటిక్ సర్జరీ అనేది కేవలం సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాదని, శస్త్రచికిత్స వైద్యుల సామర్థ్యాన్ని మరింత పెంచే ఆధునిక వైద్య వేదిక అని డాక్టర్ కాపర్ పేర్కొన్నారు. సరైన రోగి ఎంపిక, వైద్యుల నిరంతర శిక్షణ, అనుభవం, అవసరమైన మౌలిక సదుపాయాలు, సాక్ష్యాధారిత వైద్య విధానాల సమన్వయంతోనే రోబోటిక్ సర్జరీ మెరుగైన ఫలితాలను అందించగలదని వివరించారు.

సాంప్రదాయ లాపరోస్కోపిక్ శస్త్రచికిత్సతో పోలిస్తే రోబోటిక్ విధానం హైడెఫినిషన్ త్రిమితీయ దృశ్యం, పరికరాల కదలికపై మెరుగైన నియంత్రణ, కచ్చితత్వంతో కూడిన శస్త్రచికిత్సకు అవకాశం కల్పిస్తుందని తెలిపారు. శరీరంలోని క్లిష్టమైన ప్రాంతాల్లో సున్నితమైన కణజాల విభజన, కుట్లు వేయడం, పునర్నిర్మాణ ప్రక్రియలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఇది దోహదపడుతుందన్నారు.



అతి తక్కువ కోత.. మెరుగైన వైద్య సౌలభ్యం

రోబోటిక్ సర్జరీ ద్వారా చిన్న కోతలతో చికిత్స చేయడం, శస్త్రచికిత్స సమయంలో అధిక కచ్చితత్వం సాధించడం, రోగులకు తక్కువ నొప్పి, ఆసుపత్రిలో తక్కువ రోజులు ఉండే అవకాశం, వేగవంతమైన కోలుకునే ప్రక్రియకు దోహదం చేసే ప్రయోజనాలు ఉన్నాయని వైద్య నిపుణులు వివరించారు. సర్జన్లకు సౌకర్యవంతమైన భంగిమలో పనిచేసే అవకాశం కల్పించడం కూడా ఈ సాంకేతికత ప్రత్యేకతగా పేర్కొన్నారు.

పలు విభాగాల వైద్యులతో విజ్ఞాన వినిమయం

డాక్టర్ చాడ్ కాపర్ మెడికవర్ ఆసుపత్రిలోని యూరాలజీ, ఆంకోసర్జరీ, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, జనరల్ సర్జరీ విభాగాల వైద్యులతో సమావేశమై మినిమల్లీ ఇన్వాసివ్ సర్జరీ, రోబోటిక్ టెక్నాలజీలో తాజా పరిణామాలు, ఎదురవుతున్న సవాళ్లు, భవిష్యత్ అవకాశాలపై తన అనుభవాలను పంచుకున్నారు. అంతర్జాతీయ వైద్య నిపుణుల ప్రత్యక్ష మార్గదర్శకత్వం, పర్యవేక్షిత శస్త్రచికిత్సలు, నిరంతర వైద్య విద్య స్థానిక వైద్య బృందాల నైపుణ్యాభివృద్ధికి దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో మెడికవర్ ఆసుపత్రి ప్రాంతీయ డైరెక్టర్ సిద్ధారెడ్డి, డాక్టర్ ప్రమోద్, డాక్టర్ యమిని చిత్ర, డాక్టర్ సంస్కృతి, డాక్టర్ అబిద్ అలీ మీర్జాతో పాటు పలువురు వైద్య నిపుణులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ వైద్య పరిజ్ఞానాన్ని స్థానిక వైద్య సేవలతో అనుసంధానిస్తూ, రోబోటిక్ మరియు అతి తక్కువ కోతతో చేసే శస్త్రచికిత్సలను మరింత విస్తరించడం ద్వారా రోగులకు అత్యాధునిక చికిత్స అందించడమే మెడికవర్ ఆసుపత్రి లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. బెంగళూరులో రోబోటిక్ సర్జరీ సేవలను మరింత బలోపేతం చేసే దిశగా డాక్టర్ చాడ్ కాపర్ పర్యటన కీలక ముందడుగుగా నిలిచింది.

మూర్ఛ వ్యాధిపై అపోహలు వీడాలి.. అవగాహన పెరగాలి

మూర్ఛ అంటువ్యాధి కాదు..సరైన చికిత్సతో నియంత్రించవచ్చు: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

హన్మకొండ, నేటిధాత్రి:

జాతీయ మూర్ఛ వ్యాధి దినోత్సవం సందర్భంగా భార్గవ న్యూరో క్లినిక్ ఆధ్వర్యంలో, డాక్టర్ సౌమ్రాట్ సహకారంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ హెడ్‌క్వార్టర్స్ పెట్రోల్ పంపు నుంచి హన్మకొండ చౌరస్తా వరకు అవగాహన వాక్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఫిజియోథెరపీ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ మూర్ఛ వ్యాధిపై సమాజంలో ఉన్న అపోహలను తొలగించి, ప్రజల్లో సరైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మూర్ఛ వ్యాధి అంటువ్యాధి కాదని, సరైన వైద్య పరీక్షలు, నిపుణుల పర్యవేక్షణలో చికిత్స, క్రమం తప్పకుండా మందులు వాడటం ద్వారా వ్యాధిని నియంత్రించవచ్చని తెలిపారు. మూర్ఛ వచ్చిన వ్యక్తులను చూసి భయపడకుండా, వారికి తగిన ప్రథమ చికిత్స అందించి వెంటనే వైద్య సహాయం పొందేలా చూడాలని సూచించారు.

విద్యార్థులు, యువత ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలని, నాడీ సంబంధిత వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయరాదని పేర్కొన్నారు. ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంచేందుకు వైద్యులు, ఫిజియోథెరపీ నిపుణులు, విద్యాసంస్థలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు డాక్టర్ రాము వొడితెల, డాక్టర్ క్రాంతి, డాక్టర్ ప్రకాష్, డాక్టర్ శివరామకృష్ణ, ప్రొఫెసర్ సుస్మిత, వరంగల్ జిల్లా ఫిజియోథెరపీ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వంశీ, డాక్టర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు అవగాహన ర్యాలీలో పాల్గొని మూర్ఛ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999